జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :222 పేజీలు 8 వెల : 5 బుధవారం 23 ఏప్రిల్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



2లో..

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



2లో..

## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

# పేద విద్యార్థుల సాంకేతిక విద్యకు భరోసా

### హీల్‌లో అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం, మే 10 వరకు అవకాశం

ఏలూరు: జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని 'హీల్ ప్యారడైజ్' ప్రాంగణంలో సాంకేతిక విద్య కోసం ప్రత్యేకంగా అత్యాధునిక వసతులతో 'అలేఖ్య హీల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'ను ఏర్పాటు చేశారు. ఇందులో అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ కోర్సులైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధ), ఆండ్రాయిడ్, ఐవోఎస్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ కోర్సుల వ్యవధి ఏడాది పాటు ఉంటుంది. ఆయా రంగాల్లో నిష్ణాతులతో శిక్షణ ఇప్పిస్తారు. ఉచిత వసతి, భోజనం, శిక్షణ అనంతరం



ప్లేస్‌మెంట్స్‌కు సహకారమూ అందిస్తారు.

అర్హతలు ఇలా: గణితంలో 60 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలి.Ÿ గణితం, ఆంగ్లం, బేసిక్ కోడింగ్ స్కిల్స్‌పై నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. Ÿ సంవత్సరాదాయం రూ.లక్షలోపు ఉండాలి. ఆదాయ ధ్రువపత్రం, తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి.

దరఖాస్తుకు ఆఖరు తేది: మే 10

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

పాఠశాల వెబ్‌సైట్: www.healcharity.org

సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: 91000 24438

ఏ ప్రాంతం వారైనా చేరవచ్చు

హీల్ సంస్థ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సీఈవో కె.అజయ్ కుమార్ నిస్సహాయ స్థితిలో ఉన్న విద్యార్థులకు సేవ చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తు న్నాం. హీల్ ద్వారా పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే మా ధ్యేయం. దేశంలోని ఏ ప్రాంతం వారైనా ఇక్కడ చేరవచ్చు.

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని 'హీల్ ప్యారడైజ్' ప్రాంగణంలో సాంకేతిక విద్య కోసం ప్రత్యేకంగా అత్యాధునిక వసతులతో 'అలేఖ్య హీల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'ను ఏర్పాటు చేశారు.**



2లో..

## అంచనాలు పెంచి దోచేస్తున్నారు

విశాఖలో అప్పనంగా భూములు కట్టబెట్టారు

పిఎసి సమావేశంలో ప్రభుత్వంపైజగన్ ఫైర్

# తప్పు చేసిన వారిపై చట్టప్రకారమే విచారణ



2లో..

సాక్ష్యాధారాలు లేకుండా కేసులు పెట్టడం లేదు

టిడిపిపై కేసులు పెట్టేందుకు సిఐడి దుర్వినియోగం

పిఎస్ఆర్ అరెస్టై హోంమంత్రి అనిత

**వడదెబ్బ మృతులకు4 లక్షల పరిహారం విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి విపత్తు నిర్వహణ సమీక్షలో మంత్రి అనిత**

రాబోయే రోజుల్లో వడగాల్పులకు గల అవకాశాలపై హోంమంత్రి ఆరా తీయగా.. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వ చేసినట్లు- తెలిపిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు.. 92 మండలాలను ముందస్తుగా గుర్తించి ఆ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు లేకుండా ఏర్పాట్లు- చేసినట్లు- వెల్లడించారు.



సామాన్య కార్మికుల పొట్టకొడుతున్న సంస్థలు

విజయవాడలో ఆటోవాలాల భారీ నిరసన ప్రదర్శన

2లో..

# ఓలా ఊబర్‌లను నిషేధించాలి



2లో..

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు

ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత

సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు

ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి

# మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం

కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం

లగచర్ల బాధితులకున్యాయం చేయాలి

లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం

మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక

**"సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్‌ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది.**

హైదరాబాద్: కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్‌ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ-ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ

మిగతా 2లో





2లో..

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకులేదు

తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు.మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయేషన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు– చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటింగ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.




ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై

సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ– సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

# మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం



తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ–ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు– సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ–, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు– కేటీఆర్ పేర్కొన్నారు.

ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.



# అంచనాలు పెంచి దోచేస్తున్నారు

అమరావతి: ప్రతిపనిలోనూ అంచనాలను పెంచి దోచేస్తున్నారని, కూటి ప్రభుత్వంపై వైకాపా అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు పార్టీ పొలిటికల్ అఫర్స్ కమిటీ ,పీఏసీ సమావేశంలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోమన్ రాజుల కాలంలో గ్లాడియేటర్‌లను పెట్టి.. గ్యాలరీల్లో

ప్రజలను పెట్టి, మనుషులను చంపుకునే పోటీలు పెట్టేవారు. వినోదం కింద రోజుకో దుర్మార్గమైన ఆటలు పెట్టి.. ప్రజలను అందులో మునిగేలా చేసేవారు. దీనివల్ల ప్రజలు తమ కష్టాలను, బాధలను వదిలేస్తారని అభిప్రాయం.. ఇప్పుడు మన పరిస్థితి అలానే ఉంది.. విశాఖలో 3వేల కోట్ల భూమిని ఊరుపేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు 1500–2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. 36 వేల కోట్ల పనులను ఇప్పుడు 77 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు.. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదని వైఎస్ జగన్ అన్నారు. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కడంలేదని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు అంటూ ఎద్దేవా చేశార.. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి.. దేశ వ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబునాయుడు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు. గత ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు..

సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. 3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు.. ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ప్రతి క్వార్టర్‌కు 700 కోట్లు– ఇవ్వాలి. ఫీజు రియింబర్స్ మెంట్, వసతీ దీవెన కింద 3900 కోట్లు– బకాయి గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రియింబర్స్‌మెంట్ కలుపుకుంటే 7 వేల కోట్లకు గాను 700 కోట్లు– ఇచ్చాడు. ఏ రైతుకు గిట్టు–బాటు– ధరలేదు. పెట్టు–బడి సహాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు.. వ్యవస్థల్లో పారదర్శకత లేదు. పెన్షన్లు నాలుగు లక్షలు తగ్గించాడు. కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చింది లేదు. ఎక్కడ చూసినా రెడ్‌బుక్ పాలనే కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆఈ గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వైసీపీ యుద్ధ వాతావరణంలోనే పుట్టిన పార్టీ.. అంతేకాదు పార్టీ పుట్టిన తర్వాత పదేళ్లపాటు మనం యుద్ధ వాతావరణంలోనే ఉన్నామని గుర్తుచేశారు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. పీఏసీ సమావేశంలో నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పొలిటికల్ అడ్వైజరీ కమిటీ– పార్టీలో అత్యున్నతమైనది. ఇందులో తీసుకునే నిర్ణయాలు పార్టీ దశ, దిశను నిర్ణయిస్తాయి. ప్రతి అంశం మీద పార్టీకి దిశా నిర్దేశర చేస్తుంది. వివిధ అంశాల మీద సమగ్రంగా చర్చిస్తూ, పార్టీకి సూచనలు చేస్తుంది. పార్టీ ఏం చేయాలన్న దానిపైన కూడా తగిన ఆలోచనలు చేస్తుంది.. సలహాలు ఇస్తుందన్నారు.. ఇప్పుడు పార్టీని పునర్ నిర్మించే కార్యక్రమంలో భాగంగా వివిధ బాడీలను నిర్మిస్తూ వస్తున్నాం. జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు– నియోజకవర్గాలకు అబ్జర్వర్లు, పీఏసీ ఏర్పాటు– ఇలా అన్నిరకాలుగా పార్టీ నిర్మాణం అవుతోంది.. గ్రామస్థాయికి కూడా పార్టీ వెళ్లాలి.. బూత్ లెవల్ కమిటీలు కూడా ఏర్పాటుచేసుకోవాలి.. వచ్చే ఆరు నెలల్లో మొత్తం నిర్మాణం పూర్తికావాలని ఆదేశించారు. ప్రజల తరఫున మనం పోరాటాలు ఇప్పటికే మొదలుపెట్టాం. పోరాటాలు ముమ్మరం చేస్తాం అన్నారు వైఎస్ జగన్.. ప్రజల తరఫున గొంతు విప్పాలి. అందరూ ప్రజల తరఫున మాట్లాడాలన్న ఆయన.. పార్టీ అధికారంలోకి వస్తుంది.. మరింతగా ప్రజలకు సేవలందిస్తుందన్నారు.. పార్టీకి పెద్దగా మీడియా లేదు.. కానీ, టీడీపీకి పత్రికలు, అనేక ఛానళ్లు ఉన్నాయి.. సోషల్ మీడియాలో వారికి ఉన్మాదులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామస్థాయిలో కార్యకర్తను తయారుచేయాలి. అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల ముందు పెట్టడానికి ఫోన్ అనే ఒక బ్రహ్మాండమైన సాధానాన్ని వాడుకోవాలని సూచించారు.. కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు మనపై ఇప్పటి మాదిరిగానే తప్పుడు ప్రచారాలు, దుర్మార్గపు ప్రచారాలు చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడిపై వ్యతిరేకతను మూసేయడానికి ప్రయత్నిస్తున్నారు.. రాష్ట్రాన్ని ఒక భయంలో పెట్టి, పాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడి ధోరణిపై కచ్చితంగా ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారన్నారు.. చంద్రబాబు పెడుతున్న కేసులకు ఏమవుతుంది..? జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు అన్నారు జగన్.. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితులు లేకుండా చేశారని గుర్తుచేసుకున్నారు.. ఈ ప్రభుత్వం ఎన్నికేసులు పెడితే, ప్రజలు అంతా స్పందిస్తారని తెలిపారు.. ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, పన్నాగాలు తాత్కాలికం.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన చేసే పోరాటాలు, ప్రజా సమస్యలపట్ల స్పందిస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తారు. ఈ మూడు సంవత్సరాలు కూడా ప్రజల్లోకి ఉద్ధృతంగా వెళ్లాలి.. ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలి.

# రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

నిజామాబాద్: నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు– గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

# నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

హైదరాబాద్: హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు– చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు– చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది..

పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

# తప్పుచేసిన వారిపై చట్టప్రకారమే విచారణ

**విజయవాడ:** తప్పు చేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకు వెళ్లట్లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా.. గత జగన్ ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే చర్యలు తీసుకుంటు–న్నామని హోంమంత్రి అనిత చెప్పారు. తెదేపా హయాంలో ఏ అధికారీ ఇబ్బంది పడలేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం. అప్పుడు మాపై కేసులు నమోదయ్యాయి. మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు. గత వైకాపా పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు. మా పార్టీ నేతలందరిపైనా తప్పుడు కేసులు పెట్టారు. తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మహిళలు అని చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. తెదేపా నాయకులను వేధించడానికి సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్. కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు.తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా, గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే వెళ్తున్నాం. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలని అనిత అన్నారు. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మి లాంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారని అనిత అన్నారు.

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

**న్యూఢిల్లీ:** చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ

పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు–బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే.. ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.

# ఓలా ఊబర్‌లను నిషేధించాలి

**విజయవాడ:** ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా కంపెనీల మోసపూరిత చర్యలపై ఆటో కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కార్మికుల గొంతు కోస్తూ బడా సంస్థలకు మద్దతు తెలపటం పట్ల విజయవాడలో భారీ నిరసన తెలిపారు. మంగళవారం విజయవాడ బిఆర్టిఎస్ రోడ్ లో సిఐటియు అనుబంధ సంస్థ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ ఆందోళన, ర్యాలీ చేపట్టారు. వందలాది ఆటోలను నిలిపివేసి నిరసన తెలిపారు. భాను నగర్ నుండి ఫుడ్ జంక్షన్ వరకు ప్రదర్శన జరిపారు. అనంతరం ఫుడ్ జంక్షన్ వద్ద సభ నిర్వహించారు. ఈ ఆందోళనలో సిఐటియు, యూనియన్ గౌరవాధ్యక్షులు డి. కాశీనాథ్, కార్యదర్శి కార్యదర్శి కే. దుర్గారావు తదితరులు మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు ఆటో కార్మికుల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాబురావు, కాశీనాథ్, దుర్గారావు మాట్లాడుతూ... ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా సంస్థలు యాప్ ల పేరుతో ఒకవైపున ప్రయాణికులను, మరోవైపున ఆటో కార్మికులను దోచుకుంటున్నాయన్నారు. పెట్రోలు, డీజిల్, సిఎన్జి గ్యాస్ రేట్లు–, ఇన్సూరెన్స్ ఇతర ఖర్చులు, భారీ పెనాల్టీలు పెరిగిపోయాయని, ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బడా సంస్థలు పోటీ– పడుతూ ప్రయాణికులను ఆకర్షించడానికి మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎ÷–లాట్ ఫారం ఫీజు, కమిషన్లు పేరుతో ఆటో కార్మికుల శ్రమను దోచుకుంటు–న్నాయని, ఇష్టారాజ్యంగా కార్మికుల ఆదాయంలో కోత పెడుతున్నాయని తెలిపారు. ప్రయాణికులకు రాయితీలు ఇస్తున్నట్లు– మోసపూరిత ప్రకటనలు ఇస్తూ, మార్కెట్ మొత్తాన్ని కబళించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. తొలుత రాయితీలు ఇస్తున్నట్లు కనపడినా, భవిష్యత్తులో అటు– ప్రయాణికులను ఇటు కార్మికులను దోచుకుని బడా కంపెనీలు తమ ఖజానా నింపుకోవడానికి కుట్రలు పన్నుతున్నాయని ధ్వజమెత్తారు. ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటించకుండా ఈ సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా, ప్రభుత్వాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయన్నారు. పైపెచ్చు బ్యాంకులు, ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, ప్రభుత్వాలు ఈ బడా సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయన్నారు. ఆటో కార్మికులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉపాధి పేరుతో ఈ బడా కంపెనీలతో (రాపిడో) ఒప్పందాలు చేసుకోవటం శోచనీయమన్నారు. ప్రైవేటు కంపెనీలకు లాభాల కోసం ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకోవడం అధికార దుర్వినియోగం అవుతుందని అన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర

ప్రభుత్వాలు బడా సంస్థల యాప్ లను నిషేధించాలని కోరారు. గతంలో ప్రకటించినట్లు– కేంద్ర ప్రభుత్వం ఉచిత యాప్ ప్రవేశపెట్టాలన్నారు. రవాణా బడా సంస్థల అక్రమ చర్యలను నియంత్రించాలని, ప్రభుత్వం తగు చట్టాలు రూపొందించాలని అన్నారు. ప్రయాణికులకు, కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు. ఆటో, టాక్సీ, బైక్ టాక్సీ తదితర బడా సంస్థల యాప్ ల ద్వారా పనిచేస్తున్న కార్మికులకు ఎటు–వంటి రక్షణ లేదనీ, ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనీ, వారి శ్రమను దోచుకుంటు–న్నాయని తెలిపారు. మరోవైపు ఈ సంస్థల యాప్ లో లేని ఆటో కార్మికులకు కిరాయిలు లేకుండా చేస్తున్నాయని, దీనితో యాప్ లలో ఉన్న కార్మికులు, లేని కార్మికులు, మరోవైపు ప్రయాణికులు అందరూ దోపిడీకి గురవుతున్నారని వివరించారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఈ యాప్ ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, కార్మికులకు, ప్రయాణికులకు అండగా నిలవాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న బడా సంస్థలను ప్రోత్సహిస్తూ, ఆటో కార్మికులపై భారీ పెనాల్టీలు విధించడం అన్యాయమన్నారు. 100 రూపాయల ఫైన్ స్థానంలో వెయ్యి రూపాయలకు ఫైన్ పెంచడం దుర్మార్గమని మండిపడ్డారు. జీవో నెంబర్ 21 పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆటోలు, మోటార్ సైకిళ్ళు ,ఇతర వాహనాలపై భారీ పెనాల్టీలు విధించటం అన్యాయమని దుమ్మెత్తిపోశారు. ప్రభుత్వం పెనాల్టీ ల పేరుతో కొట్లాది రూపాయలు వసూలు చేసి ఖజానా నింపుకుంటు–న్నదని నిప్పులు చెరిగారు. నిబంధనలు

ఉల్లంఘిస్తున్న బడా కంపెనీలకు వత్తాసు ఇస్తూ, ప్రోత్సాహలిస్తున్నారనీ, వారితో ఒప్పందాలు చేసుకుంటు–న్నారని మరోసారి ఆరోపించారు. ఆటో కార్మికులందరికీ వాహన మిత్ర పథకం ద్వారా 10 వేల రూ.. కాకుండా 15 వేలకు సంక్షేమం పెంచుతామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, పది నెలలు గడిచినా నోరు మెదపటం లేదని అడిగారు. సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయకపోగా పెనాల్టీలు, ఇతర రూపాల్లో కార్మికుల నుండే ప్రభుత్వం భారీగా వసూలు చేయటం గర్హనీయమన్నారు. తక్షణమే ఆటో కార్మికులందరికీ హామీ ఇచ్చిన విధంగా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. 21 నెంబర్ జీవో రద్దు చేయాలనీ, పెనాల్టీలు ఆపాలని డిమాండ్ చేశారు.

# న్యూఇయర్‌కు ముందు ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..




ఈ ఏడాది చాలా వరకు ఐటీ కంపెనీలు తీవ్ర ఒడుదొడుకుల్ని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఇలా చాలా కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య తగ్గింది. ఉద్యోగులకు వేతనాల పెంపు కూడా వాయిదా వేశాయి. అయితే ఇప్పుడు దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ సంస్థ ఇన్ఫీ.. కీలక ప్రకటన చేసింది. ఉద్యోగుల్లో చాలా మంది లెటర్స్ పంపించింది. కొత్త సంవత్సరానికి ముందు ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ కీలక ప్రకటన చేసింది. ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. చాలా ఐటీ కంపెనీలు జీతాల పెంపును ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో చేపట్టాల్సి ఉండగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. దేశీయ అగ్రగామి ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మాత్రమే ఉద్యోగులకు వేతనాల పెంపు అమలు చేసింది. మిగతా సంస్థలు ఇన్ఫోసిస్, టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రా ఇలా ఏవీ ఉద్యోగులకు జీతాలు పెంచలేదు. ఇదే సమయంలో కొన్నేమో పూర్తిగా ఈ ఆర్థిక త్రైమాసికానికి నిలిపివేశాయి. ఇంకొన్ని నవంబర్, డిసెంబర్‌లో ఇస్తామని ప్రకటించాయి.

ఇదే క్రమంలో జీతాల పెంపుపై 5 నెలలుగా వాయిదా వేస్తూ వచ్చిన ఇన్ఫోసిస్ సంస్థ ఇప్పుడు జీతాల పెంపుపై ఎట్టకేలకు స్పష్టత ఇచ్చింది. వేతనాల పెంపు చేపడుతున్నట్లు ప్రకటించింది. పెరిగిన జీతాలు నవంబర్ 1 నుంచే అమలవుతాయని వెల్లడించింది. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులకు సదరు శాలరీ రివిజన్ లెటర్స్ అందించింది.

అయితే వేతనాల పెంపు ఉద్యోగులు అందరికీ వర్తించదని స్పష్టం చేసింది ఇన్ఫీ. 2021 అక్టోబర్ తర్వాత జూనియర్ స్థాయిలో సంస్థలో చేరిన ఉద్యోగులకు, ఇంకా 2021 అక్టోబర్ తర్వాత చేరిన మేనేజర్ స్థాయి సిబ్బందికి వేతనాల పెంపు లిస్ట్‌లో చోటు దక్కలేదు. దీనిపై ఇంకా స్పష్టత రాలేదు. ఇప్పటిదాకా 60 శాతం మంది ఉద్యోగులకు వేతనాలు పెరిగే అవకాశం ఉండగా.. ఈ పెంపు సుమారు 7 శాతం నుంచి 10 శాతం మధ్యలో ఉంటుందని సమాచారం.

సాధారణంగా ఐటీ కంపెనీలు జూన్‌తో ముగిసిన త్రైమాసికంలోనే వేతనాల పెంపు అమలు చేయాల్సి ఉంటుంది. ఏప్రిల్ 1 నుంచే పెరిగిన వేతనాలు అమల్లోకి రావాలి. టీసీఎస్ మినహా అన్ని కంపెనీలు ఈ ఆర్థిక సంవత్సరం వాయిదా వేయడం గమనార్హం. విప్రోలో.. ఎక్కువ జీతాలు తీసుకుంటున్న వారికి కాకుండా.. పనితీరు బాగుండి.. తక్కువ జీతం తీసుకుంటున్న వారికి వేతనాల పెంపు ఉంటుందని రిపోర్టులు హైలైట్ చేశాయి.

రెండు సార్లు జీతాల పెంపును వాయిదా వేసిన టెక్నాలజీస్ ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ ఉద్యోగులకు వేతనాల పెంపు నిలిపివేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. అమెరికా ఐటీ దిగ్గజం అసెంచర్ కూడా ఈ సంవత్సరం.. భారత్, శ్రీలంకల్లోని తమ ఉద్యోగులు అందరికీ వేతనాల పెంపు ఉండదని.. కీలక విభాగాల్లోని ఉద్యోగులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది.

# విస్తరిస్తున్న వ్యాపార సామ్రాజ్యం!

దిగ్గజ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని క్రమంగా విస్తరించుకుంటున్నారు. ఇప్పటికే దాదాపు అన్ని రంగాల్లో తన సత్తా చాటుతున్న అదానీ కొంత కాలంగా మీడియా వ్యాపారాలపైనా దృష్టి సారిస్తున్నారు. ఇప్పుడు ప్రముఖ న్యూస్ ఏజెన్సీలో సగానికిపైగా వాటా కొనుగోలు చేయడం విశేషం. అయితే ఈ డీల్ ఎంత మొత్తానికి జరిగిందో స్పష్టత లేదు. ఆసియాలో రెండో అత్యంత కుబేరుడు, అదానీ గ్రూప్ ఛైర్మన్ ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ.. తన మీడియా వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. ఇప్పుడు న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వాటాల్ని కొనుగోలు చేశారు. ఈ డీల్ విలువ ఎంత మొత్తం అనేది స్పష్టత లేదు. అదానీ గ్రూప్‌కు చెందిన మీడియా నెట్‌వర్క్స్ లిమిటెడ్ ద్వారా 50.50 శాతం వాటా కొనుగోలు చేసినట్లు అదానీ గ్రూప్.. ఈ మేరకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. గత సంవత్సరం మార్చిలో బిజినెస్, ఫైనాన్షియల్ న్యూస్ అందించే క్వింటిలియన్ బిజినెస్ మీడియా కొనుగోలుతో మీడియా రంగంలోకి అడుగుపెట్టిన గౌతమ్ అదానీ.. అదే సంవత్సరం డిసెంబర్‌లో 65 శాతం



వాటా దక్కించుకున్నారు. ఇప్పుడు ఐఏఎన్ ఎస్ న్యూస్ ఏజెన్సీలో కూడా మెజార్టీ వాటా కొనుగోలు చేయడం విశేషం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ. 11.86 కోట్లు. దీంతో లాభాల్లోని సంస్థనే అదానీ కొనుగోలు చేసినట్లయింది. ఏకంగా 50 శాతానికిపైగా వాటా కొనడం విశేషం. తాజా కొనుగోలుతో ఐఏఎన్ఎస్ కార్యకలాపాలు సహా మేనేజ్‌మెంట్ వ్యవహారాల్ని ఇక మీదట చూస్తుంది. ఇంకా.. ఐఏఎన్ఎస్‌తో డైరెక్టర్లను నియమించే హక్కులు కూడా దఖలు పడినట్లు సదరు కంపెనీ పేర్కొంది. విస్తరిస్తున్న అదానీ సామ్రాజ్యం.. గౌతమ్ అదానీ 1988 సంవత్సరంలో ఒక సాధారణ సరకుల వ్యాపారిగా జీవితం ప్రారంభించారు. తర్వాత 13 ఓడరేవుల్ని, 8 విమానాశ్రయాల్ని తమ అధీనంలోకి తీసుకొని.. భారత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలోని అతిపెద్ద ప్రైవేట్ వ్యాపారవేత్తలా నిలిచారు. ఇంకా ఆయన కోల్, డేటా సెంటర్స్, ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ సహా రాగి ఉత్పత్తి, సిమెంట్ రంగాల్లోకి కూడా తమ బిజినెస్‌ను విస్తరించారు. ఇంతేకాదు త్వరలో ప్రైవేట్ నెట్‌వర్క్ ను ఏర్పాటు చేసేందుకు 5టెలికాం స్పెక్ట్రమ్‌ను కూడా కొనుగోలు చేశారు. ఈ విధంగా అదానీ అంచెలంచెలుగా తన వ్యాపార సామ్రాజ్యం విస్తరి స్తూనే ఉన్నారు. అదానీ ప్రస్తుతం ప్రపంచ కుబేరుల జాబితాలో టాప్-20లో ఉన్నారు. ఆసియాలో ముకేశ్ అంబానీ తర్వాత రెండో స్థానంలో నిలి చారు. ఇటీవల అదానీ స్టాక్స్ పుంజుకుంటున్న తరుణంలో ఈయన నంబర్‌వన్‌కు చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# ఐఫోన్ యూజర్లకు కేంద్రం అలర్ట్..

మొన్నటికి మొన్న శాంసంగ్ యూజర్లకు కేంద్రం అలర్ట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దిగ్గజ మొబైల్ బ్రాండ్.. యాపిల్ వినియోగదారులు కూడా తమ ఫోన్లు అప్‌డేట్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ సెర్ట్-ఇన్ హెచ్చరించింది. యాపిల్ ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలు ఉన్నట్లు తెలిపింది. అయితే మీకో హెచ్చరిక. కేంద్రం ఇప్పుడు ఐఫోన్ వినియోగదారులు సహా యాపిల్ ఉత్పత్తులు అన్నింటికీ కేంద్ర ప్రభుత్వం తాజాగా హై-రిస్క్ అలర్ట్ ఇచ్చింది. కొద్దిరోజుల కిందట శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు కేంద్రం అలర్ట్ జారీ చేసింది. యాపిల్ సంస్థకు చెందిన చాలా ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలు ఉన్నట్లు గుర్తించామని కేంద్రప్రభుత్వానికి చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ (కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా) వెల్లడించింది. దీనితో యూజర్ల వ్యక్తిగత డేటాను హ్యాకర్లు దొంగలించే ప్రమాదం ఉన్నట్లు హెచ్చరించింది. యూజర్స్ వెంటనే.. తమ ఉత్పత్తుల్ని లేటెస్ట్ సెక్యూరిటీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది.

ఐఫోన్, మ్యాక్ బుక్, యాపిల్ వాచ్, యాపిల్ టీవీ ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు సఫారీ బ్రౌజర్లలో ఈ భద్రతా పరమైన లోపాల్ని గుర్తించినట్లు సెర్ట్-ఇన్ తన అడ్వైజరీలో వెల్లడించింది. 'యాపిల్ ఉత్పత్తుల్లో పలు సెక్యూరిటీ లోపాలు బయటపడ్డాయి. దీని వల్ల హ్యాకర్స్.. యాపిల్ ఉత్పత్తుల్లోని భద్రతా పరిమితుల్ని అధిగమించి యూజర్ల వ్యక్తిగత సమాచారం తస్కరించే ప్రమాదముంది.' అని తెలిపింది. ఈ లోపాల్ని




హ్యాకర్స్ గుర్తించి చొరబడితే వాళ్లు సెక్యూరిటీ పరిమితుల్ని బైపాస్ చేయగలరని.. ఏకపక్షంగా కోడ్‌ను ఎగ్జిక్యూట్ చేసి సున్నితమైన సమాచారం దొంగలించగలరని సెర్ట్ ఇన్ పేర్కొంది.

ఐప్యాడ్ 17.2 కంటే ముందు వర్షన్లు, ఐఓఎస్, ఐప్యాడ్ ఓఎస్ 16.7.3 కంటే ముందు వెర్షన్లు, మ్యాక్ సానోమా 14.2, వెంట్యురా 13.6.3, మానిటరీ 12.7.2, యాపిల్ టీవీ 17.2, యాపిల్ వాచ్ 10.2, సఫారీ 17.2 కంటే ముందు వెర్షన్లలో ఈ లోపాల్ని గుర్తించినట్లు సెర్ట్-ఇన్ వెల్లడించింది. కాగా.. యాపిల్ ఉత్పత్తులకు కేంద్రం గతంలో కూడా పలుమార్లు ఇలాంటి అలర్ట్స్ జారీ చేసింది. ఇక 2 రోజుల కిందట శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఆండ్రాయిడ్ 11,12,13,14తో పనిచేసే శాంసంగ్ ఫోన్లలో భద్రతా పర లోపం ఉందని.. దీనివల్ల వ్యక్తులకు తెలియకుండానే వ్యక్తిగత డేటాను హ్యాకర్స్ దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. అందుకే యూజర్లు ఫోన్ సెట్టింగ్సుల్లోని ఎబౌట్ డివైజ్‌లోకి వెళ్లి లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేసుకోవాలని యూజర్లకు సెర్ట్- ఇన్ సూచించింది.

# ఇక వెయిటింగ్ లిస్టే ఉండదు..

భారతీయ రైల్వే సరికొత్త ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని.. వారికి తగినట్లుగా రైళ్లను అందుబాటులో ఉంచేందుకు సిద్ధమైంది. దీంతో ఇకపై రైల్వే టికెట్ బుక్ చేసిన సమయంలో వెయిటింగ్ లిస్టే లేకుండా చూసేందుకు యోచిస్తోంది. దీంట్లో భాగంగా ఇండియన్ రైల్వేస్ రానున్న 15 సంవత్సరాలలో ఏకంగా రూ. లక్ష కోట్ల విలువైన రైళ్లు కొనుగోలు చేయనుంది. వెయిటింగ్ లిస్టే లేకుండా చేసేందుకు ఇండియన్ రైల్వేస్.. సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీని కోసం రానున్న 15 సంవత్సరాల్లో సుమారు రూ. లక్ష కోట్లు విలువచేసే కొత్త రైళ్లు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఒక జాతీయ వార్తా సంస్థకు తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి పాత రైళ్ల స్థానంలోనే సుమారు 7 నుంచి 8 వేల కొత్త రైళ్లు కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రానున్న నాలుగైదు సంవత్సరాలలోనే వీటి కోసం టెండర్లు ఆహ్వానించనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీకి తగ్గినట్లుగానే ట్రైన్లను అందుబాటులో ఉంచాలని భావిస్తోంది రైల్వే శాఖ. దీంట్లో భాగంగా ట్రైన్ల సంఖ్యను పెంచనుంది. దీనితో పాటు ట్రాక్స్, భద్రతాపరమైన టెక్నాలజీని కూడా మెరుగుపరచనుంది. ప్రస్తుతం రైల్వే శాఖ రోజుకు 10,754 ట్రిప్స్ నిర్వహిస్తోంది. వెయిటింగ్ లిస్ట్ తగ్గించేందుకే అదనంగా మరొక 3 వేల ట్రిప్స్ పెంచాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కొవిడ్-19 ముందటి పరిస్థితితో పోలిస్తే... రైల్వే 568 ట్రిప్పుల్ని అదనంగా నిర్వహిస్తుండటం విశేషం. దీనివల్ల ఏటా 700 కోట్లమంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుతున్నారని చెప్పొచ్చు. 2030 కల్లా ఈ సంఖ్య 2030 కల్లా 1000 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తుంది రైల్వే శాఖ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వేకు రూ. 2.4 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించగా దీంట్లో 70 శాతం వరకు నిధుల్ని వినియోగించినట్లు తెలిపారు అశ్వినీ వైష్ణవ్. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి దేశవ్యాప్తంగా 5 నుంచి 6వేల కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్స్ నిర్మాణం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2022-23లో రోజుకు 14కిలోమీటర్ల మేర ట్రాక్స్ నిర్మించగా.. ఈ సంవత్సరం సగటున రోజుకు 16 కిలోమీటర్ల మేర కొత్త ట్రాకుల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.

# పర్యాటకులకు మాస్కులు తప్పనిసరి..



.ప్రపంచానికి ప్రాణ భయాన్ని చూపించిన కరోనా వైరస్ మరోసారి విజృంభించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పూర్తిగా తగ్గిపోయిందని భావిస్తున్న కొవిడ్ మహమ్మారి మరోసారి బుసలు కొడుతోంది. క్రిస్మస్ పండుగ, ఆ తర్వాత న్యూ ఇయర్ వేడుకలు జరగనున్న నేపథ్యంలో.. కరోనా కేసుల్లో పెరుగుదల కనిపించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మళ్లీ కరోనా మహమ్మారి తన విశ్వ రూపం చూపిస్తుందా అని ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. 2019 లో వెలుగు చూసిన కొవిడ్ మహమ్మారి మానవాళిని మొత్తం 2 ఏళ్ల పాటు వణికించింది. కరోనా వైరస్ సోకి జనం పిట్టల్లా రాలిపోవడం, శ్వాస కోస సమస్యలతో బాధపడుతుండటం వంటి భయానక దృశ్యాలు ఇప్పటికీ కళ్ల ముందు కనిపిస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం కొవిడ్ పూర్తిగా అంతం అయిందని సంతోషించేలోపే మరోసారి ప్రపంచంపై పడగ విప్పేందుకు సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే కొత్త కేసులు పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే సింగపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. న్యూ ఇయర్ రానున్న నేపథ్యంలో ఆ దేశంలోకి వచ్చే ప్రయాణికులు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. వీటితోపాటు ఎయిర్‌పోర్టుల్లో థర్మల్ స్కానర్లు కూడా ఏర్పాటు చేసింది.

మాస్కులను తప్పనిసరి చేస్తూ సింగపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి ఎయిర్‌పోర్టులకు వచ్చే ప్రయాణికులు ఖచ్చితంగా మాస్క్‌ను ధరించాలనే మళ్లీ నిబంధనను అమల్లోకి తీసుకొచ్చింది. దీంతోపాటు ప్రయాణికుల శరీర ఉష్ణోగ్రత కొలిచేందుకు థర్మల్ స్కానర్‌లను కూడా మళ్లీ ఏర్పాటు చేసింది. కరోనా వైరస్‌కు సంబంధించిన కొత్త వేరియంట్ల కారణంగా ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాధులు శరవేగంగా వ్యాప్తి చెందుతుండటంతో సింగపూర్ ప్రభుత్వం మళ్లీ ఈ నిబంధనలను తీసుకువచ్చింది. ఫ్లూ, న్యుమోనియా, ఇతర శ్వాస సంబంధిత వ్యాధులను నియంత్రించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రజల్లో రోగ నిరోధక శక్తి తగ్గడంతో పాటు క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎక్కువ మంది ప్రయాణాలు చేస్తూ.. చాలామందిని కలుస్తుంటారని.. దీని వల్ల వైరస్ వ్యాప్తి ఎక్కువయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే ముందు జాగ్రత్త చర్యలుగా ఈ కొవిడ్ నిబంధనలను అమలు చేస్తున్నట్లు చెప్పింది. అయితే సింగపూర్ కంటే ముందే ఇండోనేసియా ఇలాంటి ముందు జాగ్రత్త చర్యలను మొదలు పెట్టింది. కొవిడ్ కేసులు పెరుగుతున్న దేశాలకు వెళ్లొద్దని ఇండోనేసియా పౌరులకు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచనలు చేసింది. రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తి చేసుకోవాలని.. మాస్కులు ధరించి.. ఇతర కొవిడ్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని కోరింది. దక్షిణాసియాలోని వివిధ దేశాల్లో మళ్లీ కొవిడ్ నిబంధనలు, ఆంక్షలు తీసుకువస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరోనా వైరస్ నియంత్రణకు ప్రభుత్వం కఠినమైన నిబంధనలను పునరుద్ధరించాలని చూస్తోందని.. సింగపూర్ డిప్యూటీ ప్రధాని లారెన్స్ వాంగ్ ఇటీవల తన ఫేస్‌బుక్ ఖాతాలో పేర్కొనడంతో సింగపూర్‌వాసుల్లో తీవ్ర భయాందోళనలు ప్రారంభమయ్యాయి.

# ఆగంతకుడు బెదిరింపులు

పారిశ్రామికవేత్త రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని, గతంలో సైరస్ మిస్త్రీకి రోడ్డు ప్రమాదం జరిగినట్టే ఆయనకు కూడా జరుగుతుందని ఓ వ్యక్తి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన విషయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. భద్రతను పెంచి, ఆ ఫోన్ కాల్ కోసం దర్యాప్తు చేపట్టడంతో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐదు రోజుల కిందట ఇంటి నుంచి తప్పిపోయిన పుణే యువకుడే ఈ ఫోన్ చేసినట్టు తేలింది. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఇటీవల ముంబయి పోలీసు కంట్రోల్ రూమ్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి.. రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని హెచ్చరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఆయనకు భద్రతను పెంచాలని.. లేదంటే సైరస్ మిస్త్రీకి పట్టిన గతే పడుతుందని బెదిరించినట్లు పేర్కొన్నాయి. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు రతన్ టాటాకు భద్రతను పెంచి, కొన్నిచోట్ల తనిఖీలు కూడా చేపట్టినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అదే సమయంలో కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసిన వ్యక్తి గురించి ఆరా తీశారు. కర్ణాటక నుంచి ఆ ఫోన్ కాల్ వచ్చినట్లు గుర్తించారు. అక్కడకు చేరుకుని నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పుణెకు చెందిన ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా గుర్తించామని పోలీసులు వెల్లడించారు. అతడు, కొద్ది రోజుల క్రితమే ఇంటి నుంచి వెళ్లిపోయిన అతడు. కర్ణాటకలో ఉన్నట్టు తేలింది. అక్కడ నుంచి ముంబయి పోలీసులకు ఫోన్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది. యువకుడు మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించాయి. అతడ్ని పుణే పోలీసులకు అప్పగించారు. ఐదు రోజుల కిందటే అతడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ గతేడాది సెప్టెంబరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి ముంబయికి రోడ్డు మార్గంలో వెళుతుండగా ఆయన వాహనం డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో మిస్త్రీతో పాటు కారులో ఉన్న మరో వ్యక్తి కూడా ప్రాణాలు కోల్పోయారు.



తమ డిమాండ్లను నెరవేర్చుకోడానికి, తమ అనుచరులను విడిపించుకోడానికి తీవ్రవాదులు విమానలను హైజాక్ చేసిన ఘటనలు ఉన్నాయి. పెద్ద పెద్ద ఓడలు, వాణిజ్య నౌకలను కూడా హైజాక్ చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయి. తాజాగా, యూరప్ ఖండంలోని ఓ ద్వీప దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్య నౌక అరేబియాన్ సముద్రంలో హైజాక్‌కు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చొరబడ్డారు. ఆ నౌక నుంచి మేడే కాల్ వచ్చింది

సోమాలియా తీరం మీదుగా వెళ్తోన్న మాల్టా నౌక గురువారం రాత్రి హైజాక్‌కు గురైనట్టు మెసేజ్ యుద్ధ నౌక, ఎయిర్‌క్రాఫ్ట్‌ను పంపిన నౌకాదళం వాణిజ్య నౌకను భద్రతను నిర్ధారించడానికి కట్టుబడి ఉంది' అని ప్రకటనలో పేర్కొంది. హైజాక్‌కు గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారని, దానిపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్ నౌకకు సాయంగా భారత

# అరేబియా సముద్రంలో నౌక హైజాక్.. రంగంలోకి దిగిన భారత నౌకాదళం

ఆరేబియా సముద్రంలో ఓ వాణిజ్య నౌకను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. నౌక నుంచి మేడే కాల్ రావడంతో భారత నౌకాదళం అప్రమత్తమైంది. ఐరోపా దేశం మాల్టాకు చెందిన ఎంవీ రుయెన్ వాణిజ్య నౌక... సోమాలియా తీరం మీదుగా వెళ్తుండగా హైజాక్‌కు గురయ్యింది. సముద్రపు దొంగలు చొరబడి నౌకను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆ నౌక నుంచి మేడే కాల్ రావడంతో నేవీ అప్రమత్తమైంది. మారిటైమ్ పెట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దిపింపినట్టు నేవీ శనివారం అధికారిక ప్రకటన వెల్లడించింది. 'డిసెంబరు 14న రాత్రి సమయంలో ఎంవీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ పోర్టల్‌లో మేడే (అత్యవసర పరిస్థితిని తెలియజేసే) సందేశం పంపింది.. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంలో గస్తీ నిర్వహిస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది' అని నేవీ తెలిపింది. 'భారత నౌకాదళం ఈ ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా ఉండటానికి, అంతర్జాతీయ భాగస్వాములు, స్నేహపూర్వక దేశాలతో పాటు నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియా తీరం దిశగా ప్రయాణిస్తోంది. దాని పైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు, శనివారం తెల్లవారుజామున రుయెన్ నౌకను భారత యుద్ధనౌక విజయవతంగా అడ్డగించినట్లు నేవీ పేర్కొంది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, నిశితంగా గమనిస్తున్నామని చెప్పింది. కాగా, 2017 తర్వాత సోమాలియా పైరెట్లు నౌకలపై జరిపిన అతిపెద్ద దాడి ఇదే. ఈ నేపథ్యంలోనే అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నేవీ హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచిం చింది. పరిస్థితులు అనుమానాస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది. కాగా, గత నెలలో టర్కీ నుంచి భారత్‌కు వస్తున్న ఇజ్రాయేల్ నౌకను యెమెన్‌కు చెందిన హౌతి తిరుగుబాటు దారులు ఎర్ర సముద్రంలో హైజాక్ చేశారు. ఇజ్రాయేల్‌లో అత్యంత సంపన్నుడైన అబ్రహాం రామి ఉంగర్‌కు చెందిన రే కార్ క్యారియర్స్ సంస్థ పేరుతో ఉన్న ఈ నౌకను బ్రిటన్ కంపెనీ యాజమాన్యంలో జపాన్ నిర్వహిస్తోంది. గాజాపై ఇజ్రాయేల్ దళాల దాడులను వ్యతిరేకిస్తూ హమాస్‌కు మద్దతుగా హౌతీ తిరుగుబాటు దారులు ఈ చర్యకు ప్లాపడ్డారు.

# ఆరుసార్లు డెలివరీ.. అవాక్కైన కస్టమర్!

ఇంటిలో సరుకులు అయిపోవడంతో ఓ వ్యక్తి.. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీలో ఆర్డర్ చేశాడు. తనకు అవసరమైన సామాన్లు ఎంపిక చేసి.. పేమెంట్ చేశాడు. తన ఖాతా నుంచి డబ్బులు డెబిట్ అయినా... ఆర్డర్ మాత్రం పెండింగ్ చూపింది. దీంతో మరోసారి ప్రయత్నించాడు. అప్పుడు కూడా అలాగే జరిగింది. చివరకు క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ పెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో వేరే యాప్‌లో ఆర్డర్ చేసుకుని సరుకులు తెప్పించుకున్నాడు. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన ఓ వ్యక్తికి విచిత్రమైన అనుభవం ఎదురయ్యింది. తాను ఆర్డర్ చేసిన వస్తువు ఆరుసార్లు డెలివరీ అయ్యింది. ఒకరి తర్వాత ఒకరు ఆరుగురు తన తలుపుతట్టడంతో అతడు షాకయ్యాడు. తనకు ఎదురైన ఈ అనుభవాన్ని కస్టమర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నాడు. హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన ప్రణయ్ లోయ అనే వ్యక్తి ఇంట్లో సరకుల కోసం స్విగ్గీ యాప్‌లో ఆర్డర్ పెట్టారు. ఆన్‌లైన్‌లో నగదును చెల్లించినప్పటికీ ఆర్డర్ స్టేటస్‌లో మాత్రం 'క్యాన్సిల్' అని చూపించింది. మరోసారి ఆర్డర్ పెట్టినా అలాగే జరిగింది. దీంతో కొన్ని వస్తువులను మాత్రమే ఆర్డర్ చేసి.. క్యాష్ ఆన్ డెలివరీ అని పెట్టినా ఫలితం లేకపోయింది. దీంతో విసిగిపోయిన ప్రణయ్.. మరో యాప్‌లో ప్రయత్నించాడు. జెప్టో యాప్‌లో తనకు అవసరమైన సరకులను ఆయన ఆర్డర్ పెట్టుకున్నారు. అయితే, కాసేపటికి ప్రణయ్ ఫోన్‌కు వరుసగా కాల్స్ రాక మొదలయ్యింది. తలుపు తెరిస్తే ఆయన గుమ్మం ముందు ఒకరి తర్వాత మరొకరు ఆరుగురు స్విగ్గీ డెలివరీ బాయ్స్ దర్శనమిచ్చారు. మొత్తం 20 లీటర్ల పాలు, 6 కిలోల దోశల పిండి, ఆరు ప్యాకెట్ల పైనాపిల్ సహా ఇతర సరుకులు ఆయన చేతిలో పెట్టారు. యాప్‌లో సాంకేతిక లోపం వల్లే ఇలా జరిగినట్లు తెలుస్తోంది. 'వీటిని నేనేం చేసుకొను?' అంటూ 'ఎక్స్' ద్వారా తన అనుభవాన్ని ప్రణయ్ పోస్ట్ చేశారు. 'పేదలకు పంచిపెట్టండి' అంటూ ఓ నెటిజన్ సూచించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం ట్విట్టర్‌లో వైరల్ అవుతోంది. వేలాదిగా వ్యూస్, వందలాదిగా కామెంట్లు వచ్చాయి. దీనిపై స్విగ్గీ స్పందిస్తూ.. అంతరాయానికి చింతిస్తున్నామని పేర్కొంది. మీకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని, దయచేసి మీ ఆర్డర్ ఐడీని మాకు పంపితే వెంటనే పరిశీలిస్తామని తెలిపింది.

# ఈ నెల 25వ తేదీన విడుదల కానున్న 6జర్నీ సినిమాలో బాబా కల్లూరి నటన అద్భుతం...............




ఉదయం న్యూస్ చాగలమర్రి

మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మిత్రుడు బుల్లితెర వెండితెరలో తనదైన శైలిలో నటన రూపంలో విభిన్న పాత్రల్లో పోషిస్తూ చిత్రాల్లో కనిపిస్తున్న బాబా కల్లూరి ఆయన నటించిన నూతన చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న 6జర్నీ చిత్రంలో నటించడం జరిగింది. బాబా కల్లూరి మాట్లాడుతూ అరుణ కుమారి ఫిలిమ్స్ పతాకంపై పాల్యం శేషమ్మ బసిరెడ్డి ప్రొడ్యూసర్ పాల్యం రవి ప్రకాష్ రెడ్డి నిర్మిస్తున్నటువంటి చిత్రం 6 జర్నీ హీరో హీరోయిన్లుగా సమీర్ దత్త, పల్లవి రాథోడ్ గా నటిస్తున్నారు. ముఖ్యపాత్రులుగా టేస్టీ తేజ, పాల్యం రవి ప్రకాశ్ రెడ్డి రమ్య రెడ్డి, బాబా కల్లూరి, మిలటరీ ప్రసాద్, అవంతిక, సంజయ్ ఆచార్య, సాహితి, అభిరామ్ నటిస్తున్నారు. ఈ చిత్రానికి బషీర్ ఆలూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇకపోతే ఈ చిత్రానికి హైలైట్ గా సినిమా ఆటోగ్రఫీ ఉండబోతుంది రాజేంద్ర ప్రసాద్ తో ఆ నలుగురునటసింహం నందమూరి బాలకృష్ణతో శ్రీమన్నారాయణ , జగపతిబాబుతో పెళ్లయిన కొత్తలో , హీరో ఆది సాయికుమార్ తో ప్యార్ మే పడిపోయానే సినిమాలకు కెమెరామెన్ గా పనిచేసినటువంటి టీ. సురేందర్ రెడ్డి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫి అందిస్తున్నారు. ఈ సినిమాకి కథ హైలెట్ గా ఉండబోతుంది అని తెలిపారు. కథకి సంబంధించినటువంటి అందమైన లొకేషన్స్ లలో పాడేరు , అరకు , రామగుండం , చిక్బల్లాపూర్ లొకేషన్లలో చిత్రీకరణ జరుపుకోవడం జరిగింది. ఎడిటింగ్ ఎన్.శ్రీనుబాబు , ఇకపోతే ప్రత్యేక ఆకర్షణ గా యం.ఎన్.సింహా మ్యూజిక్ అందిస్తున్నారు. సింగర్ హరిచరణ్ రామ్ కి పాడిన పాటలు ఆకాశంలోని చందమామ , ఇది రామదండురా ఇప్పటికే రిలీజ్ అయిన రెండు పాటలు ఒక మిలియన్ వ్యూస్ యూట్యూబ్లో దూసుకుపోతుండడం విశేషం. ఈ సినిమా ప్రొడ్యూసర్ పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించడం జరిగింది. బాబా కల్లూరి మాట్లాడుతూ 6జర్నీ మూవీ ఆరు మంది సంతోషంగా ఎంజాయ్ చేసుకుంటూ అడవిలో వెళ్తున్న క్రమంలో కొన్ని అనుకోని
సంఘటనలు వాళ్ళ జీవితాలలో జరగటం వాళ్లు ఆ అడవిలో ఆ ఇబ్బందులను ఎదుర్కొని వాళ్లు పడిన కష్టాలు ఆ భగవంతుడు చూస్తూ ఆ శ్రీరాముల వారు వాళ్ళని ఏ విధంగా కాపాడారో తెలియాలంటే ఈ 6 జర్నీ సినిమా అందరూ ఏప్రిల్ 25న థియేటర్లలో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అవుతుందని డైరెక్టర్ బషీర్ అలూరి తెలిపారు. ఈ సినిమాకి పని చేసినటువంటి హీరో హీరోయిన్లుగా సమీర్ దత్త పల్లవి రాథోడ్ ముఖ్యపాత్రులుగా టేస్టీ తేజ, పాల్య%శీ% రవి ప్రకాష్ రెడ్డి, రమ్య రెడ్డి, బాబా కల్లూరి,అవంతిక, మిలిటరీ ప్రసాద్, సంజయ్ ఆచార్య, అభిరామ్ అందరికీ తెలుగు సినిమా ఇండస్ట్రీలో మంచి భవిష్యత్తు ఉండబోతుందని అలాగే సినిమాకి పని చేసినటువంటి ప్రతి టెక్నీషియన్స్ టీం సభ్యులకు డైరెక్టర్ బషీర్ ఆలూరి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## వక్ఫ్ బోర్డు బిల్లు సవరణకు వ్యతిరేకంగా జరగబోయే భారీ ర్యాలీ

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డలో బుధవారం వక్ఫ్ బోర్డు బిల్లు సవరణకు వ్యతిరేకంగా జరగబోయే భారీ ర్యాలీకి సిరివెళ్ల మండల కేంద్రం నుండి భారీగా తరలి వెళ్లడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సిరివెళ్ల మండల కన్వీనర్ తబా జమాల్ బాషా, ఇబ్రహీం లు తెలియజేశారు. సిరివెళ్ల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా ముస్లింలకు వ్యతిరేకంగా ముస్లిం లకు చెందవలసిన వక్ఫ్ బోర్డు బిల్లును సవరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు సెక్యులర్ వాదులు వ్యతిరేకించవలసిన అవసరం ఉందని అన్నారు. రేపు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే భారీ ర్యాలీకి సిరివెళ్ల మండలం నుండి తండోపతండాలుగా ముస్లిం సోదరులందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు

## రజతోత్సవ సభతో కాంగ్రెస్ ఉనికి కోల్పోవడం ఖాయం.



ఉదయం న్యూస్ వనపర్తి.

కె.సి.ఆర్ పిలుపుకు ప్రజల నుండి అనూహ్య స్పందన.
గడప గడప నుండి కదులుతున్న ప్రజలు.వనపర్తి మండలం రజతోత్సవ సన్నాహక సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్. ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సభకు సమాయత్తం చేయడం కోసం జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో రజతోత్సవ సభకు ప్రజలు నాయకులు కార్యకర్తలు కదులుతున్నారని భారత రాజకీయ చరిత్రలో ఈ సభ చారిత్రాత్మక అవుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను తమ మాయమాటలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి డబ్బుల సంచులు డిల్లీకి తరలించడం పనిగా పెట్టుకున్నారు అని ప్రజాసంక్షేమం గాలికి వదిలేసి ప్రజలను హరిగోసా పడుతున్నారని స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీధర్ విమర్శించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కె.సి.ఆర్ అండగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కేమాణిక్యం డేగ మహేశ్వర్ రెడ్డి చిట్యాల రాము గోపాల్ నాయక్ లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు రాము నీలేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కోళ్ల వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఉదయం న్యూస్ వనపర్తి.



రైతు రుణమాఫీ. ఉచిత విద్యుత్ 200 యూనిట్లుమహిళకు ఉచిత బస్సు ప్రయాణంగ్యాస్ సబ్సిడీ,రైతు భరోసా,%దీజ% కమీషన్ ఏర్పాటు కులగణన, రైతు కమీషన్ ఏర్పాటు విద్యా కమీషన్ ఏర్పాటు. వైశ్య కార్పొరేషన్లిరైతు కూలీలకు రైతు భరోసా సన్న వడ్లకు 500 బోనస్-సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలుతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము.గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము. %ాజ% వర్గీకరణ పూర్తి చేశాము. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాముతెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణజయ జయహే తెలంగాణ అధికారిక గేయం.
తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారంగద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన.
సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం.సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు స ర్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాములి.
దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాంప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం.ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము
ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాంతెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం.గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం. %=శీఖీ=% పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళు ్ళ ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాముఅర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము
ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాములి.తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లు పదేళ్ళ కంటే ఎక్కువగా పండించాము.ఇలా చెప్పుకుంటూ పోతే.. కో కొల్లలు ఉన్నాయి.

## ఈ నెల 25వ తేదీ విడుదల కానున్న మన ఇద్దరి ప్రేమ కథ చిత్రంలో మంచి క్యారెక్టర్ గా నటిస్తున్న బాబా కల్లూరి...............

ఉదయం న్యూస్ చాగలమర్రి



మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మిత్రుడు బుల్లితెర వెండితెరలో తనదైన శైలిలో నటన రూపంలో విభిన్న పాత్రల్లో పోషిస్తూ చిత్రాల్లో కనిపిస్తున్న బాబా కల్లూరి ఆయన నటించిన నూతన చిత్రం ఈ నెల 25వ తేదికి విడుదల కానున్న మన ఇద్దరి ప్రేమ కథ చిత్రంలో నటించడం జరిగింది. ఇక్బాల్, ప్రియాంక, మౌనిక, హీరో హీరోయిన్లుగా మినీ థియేటర్స్ ఫిలిమ్స్ నిర్మిస్తున్నటువంటి చిత్రం మన ఇద్దరి ప్రేమ కథ ఈ చిత్రం ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్ రిలీజ్ అవుతుందని డైరెక్టర్ ఇక్బాల్ తెలియజేశారు. ఈ సినిమాలో ముఖ్యపాత్రులుగా బాబా కల్లూరి మాట్లాడుతూ నన్ను గుర్తించి ఒక కుటుంబంలో జరిగే యదార్థ సంఘటనకు సరిపోయే తాగుబోతు క్యారెక్టర్ చాలా ముఖ్యమైనది ఆ క్యారెక్టర్ కి బాబా కల్లూరి అయితే బాగుంటుంది అని అసోసియేట్ డైరెక్టర్ సంద్రపల్లి వెంకీ , తాడి గోవింద్ నన్ను నమ్మి డైరెక్టర్ ఇక్బాల్ కు పరిచయం చేయడం ఆయన వెంటనే నన్ను చూసి తాగుబోతు క్యారెక్టర్ ఇవ్వటం నేను నటించడం జరిగింది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్షన్ టీంకి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించినటువంటి ట్రైలర్ అద్భుతం ఉందని మధుర ఆడియో ద్వారా రిలీజ్ అయినటువంటి అలిగి వెళ్లిపోమాకే పిల్ల పాట యూట్యూబ్లో యూత్ ని పిచ్చెక్కిస్తుంది అని తెలుగు సినిమా ఇండస్ట్రీలో టాక్ అలాగే మధుర ఆడియో ద్వారా రిలీజైనటువంటి సాంగ్స్ కూడా అద్భుతంగా ఉందని ప్రశంసలు అందుతున్నాయి. ఈ సినిమాలో ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి ఫ్రెష్ లవ్ స్టోరీ ఆ లవ్ స్టోరీ వెనకాల ఉన్నటువంటి ప్రాబ్లమ్స్ ఎదుర్కొనే విధానం సస్పెన్స్ థ్రిల్లర్గా ఈ మూవీ ఉండబోతుందని థియేటర్స్ కి వచ్చిన ప్రతి ప్రేక్షకుడికి ఈ సినిమా వాళ్ళ జీవితంలో జరిగిన యదార్థమైన సంఘటనలు ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టు కనబడుతుందని డైరెక్టర్ ఇక్బాల్ తెలిపారు. ఇక మ్యూజిక్ విషయానికొస్తే రియాన్ చాలా అద్భుతమైన మ్యూజిక్ అందించారు. ఆర్ఆర్ ఈ సినిమాకి చాలా ప్లస్ అవుతుందని కథకు తగ్గట్టు లొకేషన్ కూడా అద్భుతంగా ఉన్నాయని డైరెక్టర్ గారు తెలిపారు. సినిమాటోగ్రాఫ్ రామ్ కందన్, ఎడిటింగ్ రామస్వామి ముఖ్యపాత్రులుగా ఇక్బాల్, మౌనిక, ప్రియాంక,
బాబా కల్లూరి, నందితా రెడ్డి నటించారు.




## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

ఉదయం న్యూస్:-డోన్



పట్టణం,పాతపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన నేడు ధరిత్రీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వము 70 శాతం నీరు, 30 శాతం భూమి ఆక్రమించింది. నేడు పరిశ్రమల నుండి వెలువడే కల్మష రసాయనాల నుండి వెలువడే కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ఫ్లోరో హైడ్రో కార్బన్ లాంటి విష వాయువులు వాతావరణంను కలుషితం చేసి, ఓజోన్ పొరను తూట్లు పొడిచి, అతినీలలోహిత కిరణాలు ప్రసరించడం ద్వారా భూమి వేడెక్కడం జరుగుతుంది. రోజు రోజుకు వేడెక్కి వాతావరణం కలుషితం అవుతుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. పుడమి తల్లిని కాపాడుకుందాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకట రమణ, సుబ్బారెడ్డి, వెంకట లక్ష్మీ, బాబు, రాధ ,లక్ష్మీ కాంత రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు రఘునాథ్, ఎస్తేరమ్మ, మధు సూధన్ రెడ్డి, సుభాన్, శ్రీనివాసులు, శివన్న, ఆదినారాయణ, రమేష్, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, ముని రాజు, ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకకు హాజరైన మాజీ మంత్రి



ఉదయం న్యూస్ వనపర్తి.

ముసాపెట్ మండలం, మహ్మద్ హుసేన్ పల్లి గ్రామాని కి చెందిన మాజీ సర్పంచ్ నిర్మల కాశీ నాథ్ సాగర్ అన్న వెంకటయ కుమారుడు శేఖర్ దీపిక ఇంట్లో వివాహా వేడుకలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.
మాజీ మంత్రి వెంట పార్టీ అధ్యక్షులు గొల్ల శేషయ్య సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్ చెన్నారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రవేట్ స్కూల్ బస్సును తనిఖీ చేసిన సిద్దిపేట ట్రాఫిక్

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్




సిద్దిపేట పట్టణం వాహన తనిఖీలలో భాగంగా శ్రీ చైతన్య ప్రైవేటు స్కూల్ బస్సును తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ. తప్పకుండా డ్రైవర్ యూనిఫామ్ ధరించాలని బండి ఫిట్నెస్ ఉందా లేదా ప్రతిరోజు తనిఖీ చేసుకోవాలని సూచించారు పిల్లలను ఎక్కించుకొని పోయేటప్పుడు మరియు ఇండ్ల వద్ద దించేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ మరియు వాహనానికి సంబంధించిన ప్రతి ఒక్క పేపర్ ఎప్పుడూ వాహనంలోనే ఉంచుకోవాలని తెలిపారు. స్కూల్ పిల్లలు కాబట్టి వాహనాన్ని నెమ్మదిగా జాగ్రత్తగా నడిపించి పిల్లలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని తెలిపారు. డ్రైవర్ కు క్రమశిక్షణ నిబద్ధత చాలా ముఖ్యమన్నారు. రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. వేసవికాలం అయినందున ఫైర్ ప్రాబ్లం రాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డ్రైవర్లకు సూచించారు.

## కూతురి ప్రేమ

తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



పెద్ద శ్రీమంతుల ఇంట్లో ఇంటి యజమాని చనిపోయారుచాలా మంది బంధుమిత్రులు ఇంటికి చేరారు.
ఇంట్లో అందరూ శోక సాగరంలో మునిగిపోయారు,భార్య, నలుగురు మగ పిల్లలు ఒక ఆడపిల్ల,భార్యను పిల్లలను కష్ట పడి జీవితంలో ఒక మంచి స్థాయికి.తెచ్చి న్యాయంగా సంపాదించిన దానితోనే పిల్లలందరిని మంచి ఆస్తి చేసి ఇచ్చాడు. ఆడపిల్లకు మంచి సంబంధం మంచి ఇంటికి ఇచ్చి పెళ్ళి చేశాడు.మృదు స్వభావం ఆయనది చాలామందికి సహాయం చేసేవాడు. నిజం చెప్పాలంటే చాలా మంచి వ్యక్తి.అన్ని పనులు పూర్తి అయ్యాక శవాన్ని ఎత్తుదాం అనుకునే లోపలే, ఒక వ్యక్తి పరిగెడుతూ వచ్చాడు,ఆగండి ఆగండీ నేను ఒక విషయం చెప్పాలి అని అడ్డు వేశాడు. ఇలాంటి టైం లో ఏంటి ఇది అని అడిగారు అంతలో ఒక పెద్దాయన ముందుకు వచ్చి ఏమైంది అని అడిగాడు.
ఆయన చెప్పిన మాటకు అందరూ ఆశ్చర్య పోయారు, నాకు పదిహేను లక్షలు అప్పు ఉన్నాడు, అని చెప్పాడు. అందరూ గుస గుస మాట్లాడుకున్నారు. తరువాత అందరూ అన్నారు ఈ కార్యక్రమం అయ్యాక మాట్లాడదాం అన్నారు. పెద్దవాళ్ళందరు,లేదు లేదు
ముందు డబ్బుల విషయంలో ఎవరో ఒకరు మాట ఇస్తేనే నేను శవాన్ని తీసుకెళ్లడానికి ఒప్పుకుంటాను, అని పట్టు బట్టాడు. మగపిల్లల దగ్గరికి వెళ్ళి విషయం చెప్పి డబ్బులు ఇస్తాము అని ఆయనకు మాట ఇవ్వండి అని అడిగారు.అయితే నలుగురు ఒప్పుకోలేదు. అందరికి
చాలా విచిత్రం అనిపించింది. ముందు ఈ పని ఎలా జరగాలి అని పెద్దలందరు చర్చించుకుంటున్నారు, అలా అలా విషయం లోపల ఉన్న ఆడవాళ్ళ దాకా వెళ్ళింది.
ఇది విన్న ఆ పెద్దాయన కూతురు ఎంతో దుఃఖంలో ఉన్నా కూతురు, ఏడుస్తూ బయటికి వచ్చింది. ఇవి నా తండ్రే నాకు ఇచ్చిన నగలు ఇవి తీసుకోండి అని ఆ పెద్దాయనకు ఇచ్చింది.
ముందు అంత్యక్రియలు జరగనియ్యండి నా తండ్రికి, మానాన్న మర్యాదకు ఎలాంటి భంగం కలగకూడదు అని తన నగలు అన్నీ ఇచ్చేసి ఏడుస్తూ లోపలికి వెళ్ళింది,
తరువాత అందరూ దహన సంస్కారాలు ముగించి వచ్చారు.
నగలను తీసుకున్న ఆవ్యక్తి లోపలికి వచ్చి ఒక మూటను చనిపోయిన ఆయన కూతురి ముందు పెట్టాడు, తీసుకో తల్లి నీ నగలు ఈ పదిహేను లక్షలు,
అని చెప్పాడు అందరూ అక్షర్యపోయారు,అప్పుడు ఆయన నవ్వి ఇలా అన్నాడు నిజానికి చెప్పాలంటే.
ఆయన నా దగ్గర ఎలాంటి అప్పు చేయలేదు,
నిజం చెప్పాలంటే నాకు చాలా అత్యవసర పరిస్థితిలో డబ్బు అవసరమైతే నీకు ఎప్పుడు వీలైతే అప్పుడే ఇవ్వు అని ఇచ్చాడు. మళ్ళీ ఇద్దామని అనుకునే లోపే ఆయన చనిపోయారు అని తెలిసి పరుగున వచ్చాను,అయితే ఎవరికి ఇవ్వాలి అని తోచలేదు ఇంతమందిలో ఎవరికి అర్హత ఉంది అని గుర్తించడం కష్టమనిపించింది.అందుకే ఈ నాటకమాడాను. తీసుకో బేటా,అని చెప్పి వెళ్ళిపోయాడు,తల దించుకున్న నలుగురు కొడుకులు తల ఎత్తలేదు. తిథి కర్మలకు కూతురే డబ్బులు ఖర్చుపెట్టి మిగిలిన డబ్బులు అమ్మకు ఇచ్చి భర్త వెంట ఏడుస్తూ వెళ్ళిపోయింది భారమైన హృదయంతో,
మగపిల్లలే కావాలి అని పరితపించేవారు తెలుసుకోవలసిన కథ ఇది.
ఇప్పటి కాలంలో అలా లేదు అందరూ సమానంగా ఉన్నారు. అమ్మాయిలు కూడా అమ్మా నాన్నలను ప్రేమిస్తున్నారు వాళ్లకు ఇచ్చే గౌరవం వారికి ఇస్తున్నారు.. తెలంగాణ చేనేత ఐక్యవేదిగా స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# వివాహానికి ఆర్థిక సహాయం

**కౌతాళం ఉదయం న్యూస్ :**



మండల కేంద్రం లో ఎన్టీఆర్ కాలనీ వద్దె నరసన్న కూతురు వివాహానికి తనవంతు గా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన జిల్లా ఉపా అధ్యక్షులు చెన్న బసప్ప సోదరుడు కాశీ విశ్వనాథ్. అందించారు. నరసన్న వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, కోడిగుడ్ల రామాంజిని, రఘురామ్, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాళీమాత దేవాలయానికి లక్ష రూపాయలు విరాళం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలోని కాళీమాత దేవాలయానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చినప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత తిరుమల మహేష్. పాత బజార్లో కొలువైనటువంటి కాళీమాత దేవాలయం ఉందా సమిత కమిటీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల మహేష్ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.

# పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోని విద్యుత్ అధికారులు

## ఏదైనా ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా

## కాలనీవాసుల మోరా

**కౌతాళము ఉదయం న్యూస్ :**



: పలుమార్లు విన్నవించుకున్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని కంప్లైంట్ పై అధికారులకు ఫిర్యాదు చేసిన మేము కంప్లైంట్ తీసుకుంటున్నామని ఐడి నెంబర్ ఇచ్చారు. %×ౖ% 2501130119 ఏఐ అధికారులకు పలుమార్లు చెప్పిన ప్రయోజనం లేకపోయిందని కాలనీవాసులు వాపోతున్నారు.వివరాలకు వెళితే కుంటానహాల్ గ్రామం లో ఉర్దూ స్కూల్ బావి దగ్గర ఎర్త్ వైర్ గాలివానలకు పలుమార్లు విద్యుత్ వైర్లు తెగిపోతున్నాయని శాశ్వత పరిహారం చూపమని ఎన్నోసార్లు పలుమార్లు విన్నవించిన అధికారులు మాత్రం వచ్చి అదే వైరిని తగిలించి ప్యాచ్ అంటించి వెళ్తున్నారే గాని కొత్త వైర్లు వేయడానికి సంకోచించడం లేదని. కనీసం ఎర్త్ వైర్ కు నీళ్ళు కూడా పోయడం లేదని ఏ క్షణాన ఏమవుతుందని భయంతో బిక్కుబిక్కుమంటున్నామని కాలనివాసులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపుతారని .సదకాలి. జాకిర్. మొహమ్మద్ %ఖఎ%. ఇసుఫ్. శర్మస్ వాలి. షేక్షవాలి అబ్దుల్లా కోరుచున్నారు.

# మెగా డీఎస్సీ పేరుతో జగన్ యువతకు మోసం చేశారు



**బద్వేలు నియోజకవర్గ కూటమి నాయకుడు సూర్యనారాయణ రెడ్డి**

**.బద్వేలు ఉదయం ప్రతినిధి**

వైసీపీ హయాంలో మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగ యువతను మాజీ సీఎం జగన్ మోసం చేశారని బద్వేలు నియోజకవర్గ. కూటమి నాయకుడు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు డీఎస్సీ నోటిఫికేషన్ పై తొలి సంతకం చేసి నిరుద్యోగులకు న్యాయం చేశారన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 6 వేలు డీఎస్సీ ఇస్తానని నమ్మించి మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ఇచ్చిన మాట ప్రకారం 16 వేల డీఎస్సీ పోస్టులను విడుదల చేశామన్నారు. . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. పాస్టర్లకు ఐదు వేలు, ఆర్పిలకు 10 వేలు జీతం పెంచడం జరిగిందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని దాన్ని సరిదిద్దుతూ సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో డీఎస్సీ పోస్టు అత్యధిక రావడం సంతోషకరమన్నారు.

# వైభవంగా విగ్రహం ప్రతిష్ట మహోత్సవం



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు పట్టణం మైదుకూరు రోడ్డు లోని శ్రీ కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలో సోమవారం నుండి గురువారం వరకు వైభవంగా శ్రీ తెస్తాలే కార్య సిద్ధి వినాయక స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాన్ని శ్రీరామ కవచం శివరామకృష్ణ శర్మ రాయి పెద్ది సుబ్బరామ శర్మ బోయలకుంట్ల సుబ్బ నరసయ్య స్వామి, ప్రభాకరయ్య స్వామి, అన్నదానం సుబ్రహ్మణ్యం శర్మ, కృష్ణ పార్టీ లక్ష్మీనారాయణ శాస్త్రి ఎస్ చరణ్ శర్మ ఆధ్వర్యంలో విగ్ర ప్రతిష్ట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం జరిగిందిస్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఆర్యవైశ్య ప్రముఖులు యాదాల కృష్ణమూర్తి, పెద్ది శెట్టి పిండి లక్ష్మయ్య, కొలిశెట్టి రమేష్, ప్రిన్సిపాల్ చిన్ని బసవయ్య, పరిటాల వెంకటసుబ్బయ్య, సముద్రాల రఘురామయ్య,వి, వి , రమణ తో పాటు పలువురు ప్రముఖులు, వ్యాపారస్తులు విగ్ర ప్రతిష్ట మహోత్సవంలో స్వామివారిని దర్శించుకున్నారు, వారికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ,తో పాటు పలువురు కమిటీ సభ్యులు పలువురికి ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు

# పక్కదారి పడుతున్న చౌక బియ్యం - బస్తాల కొద్దీ అక్రమాలు

**అధికారుల అండతో పేదల బియ్యం స్మగ్లర్ల పరం**

**అక్రమ దారులతో అధికారుల కుమ్మక్కు**

**అక్రమ దారులు ఇచ్చే ముడుపులతో అధికారుల ఖుషి**

**నేరుగా రైసు**

**మిల్లులకు చేరుతున్న చౌక బియ్యం - అక్కడే పాలిష్**

**నాయకులకు సన్మానాలు సత్కారాలు చేస్తున్న స్మగ్లర్లు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న చౌక బియ్యం అధికారుల అండతో పెద్ద మొత్తంలో నల్ల బజారుకు తరలిపోతుంది బద్వేల్ కేంద్రంగా ప్రతినెల టన్నులకొద్ది చౌక బియ్యం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు ఇది చాలాకాలంగా జరుగుతున్న విషయం ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారు తమకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అధికారపక్షం ప్రతిపక్షం నేతలకు పండుగ రోజుల్లో సన్మానాలు

సత్కారాలు చేసి వారు మెప్పు పొందుతుంటారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం తాజాగా రెండు రోజుల క్రితం జరిగిన ఉగాది రంజాన్ పండుగ రోజుల్లో నాయకులకు సన్మానం సత్కారాలు జరిపిన సందర్భాలు ఉన్నాయి చౌక బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు ప్రతినెల చౌక బియ్యం తరలించడం వల్ల అన్ని ఖర్చులు పోను కోటి రూపాయలు వరకు ఒక్కో అక్రమ దారునికి మిగులుతుందని విశ్వసనీయ సమాచారం సంబంధిత అధికారులకు అన్ని తెలిసి కూడా కనీసం నామమాత్రం చర్యలు తీసుకోవడం లేదు

చౌక బియ్యం తరలించే వారు ఇచ్చే ముడుపులు కారణమని సమాచారం బద్వేలు కేంద్రంగా ప్రతి వార్డులో ఇంటికి వెళ్లి చౌక బియ్యాన్ని సేకరిస్తున్నారు కిలో 20 రూపాయలు ప్రకారం తీసుకుంటున్నారు చౌక బియ్యం తరలిస్తున్న వారు ఎవరు అనే విషయం ప్రత్యేకంగా చెప్పన అవసరం లేదు ఏ సమయంలో చౌక బియ్యాన్ని ఎక్కడికి తరలిస్తున్నారు తరలిస్తున్న వెహికల్ నెంబర్ తో సహా అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ వారు ఏమి తెలియనట్లుగానే వ్యవహరిస్తారు రేషన్ బియ్యం ఎక్కడ పట్టుబడిన దాని మూలాలు బద్వేల్ లో ఉన్నాయంటే ప్రతినెల ఏ స్థాయిలో అక్రమ రవాణా జరుగుతుందో చెప్పకనే తెలిసిపోతుంది బద్వేలు గోదాం నుంచి చౌక డిపోలకు రేషన్ బియ్యం చేరుతాయి ప్రతి నెల వచ్చే ఈ రేషన్ బియ్యం కొన్నిసార్లు డిపోలకు చేరకముందే నేరుగా గోదాం నుంచి స్టగ్లర్ల ప్రవేట్ గోడౌన్లకు చేరుతుంటాయి ఇది కూడా సంబంధిత అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోరు సమయం లేనప్పుడు రేషన్ బియ్యాన్ని కొద్దిరోజులపాటు నిలువ ఉంచేందుకు స్మగ్లర్లు బద్వేలు కేంద్రంగా

దాదాపు 10 వరకు ప్రైవేట్ గోదాములు ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం స్మగ్లర్ల నెట్వర్క్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు రేషన్ బియ్యం నిల్వ ఉంచే ప్రైవేటు గోడౌన్లు గురించి సంబంధిత అధికారులకు తెలియదా ?

అంటే ఎంతో బాగా తెలుసు కానీ ఏమాత్రం చర్యలు తీసుకోరు గతంలో బద్వేలు గోదాము లో పనిచేసిన ఒక అధికారి నేరుగా ఒక స్మగ్లర్ ఏర్పాటుచేసిన వాహనంలో రేషన్ బియ్యాన్ని

లోడ్ చేస్తూ ఉన్నత అధికారులకు పట్టుపడ్డాడు ఆ తర్వాత స్మగ్లర్లే పై అధికారులతో మాట్లాడి వారు అడిగిన ముడుపులిచ్చి తిరిగి అదే అధికారిని బద్వేలు గోదాంకు తెచ్చుకున్నారు గోదాంలో పనిచేస్తున్న కొందరు ప్రైవేట్ వ్యక్తుల

ద్వారా ఈ వ్యవహారం నడుస్తున్నట్లు సమాచారం

ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు నల్ల బజారుకు ప్రైవేటు వ్యక్తుల సాయంతో తరలించారు ఈ విషయంపై అధికారులకు లికిత పూర్వక ఫిర్యాదులు వచ్చినప్పటికీ తాము ఎన్నికల నిర్వాహనకు వచ్చిన అధికారులమని చెప్పి ఫిర్యాదులు పక్కన పెట్టారు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ ఫిర్యాదులు అడ్డుపెట్టుకొని కొందరు రెవెన్యూ సిబ్బంది స్మగ్లర్లను తమదైన పద్ధతిలో బెదిరించి బాగానే వారి నుంచి ముడుపులు దండుకున్నారు ఈ విషయం ఇప్పటికీ చర్చగానే ఉంది ఇంకో విషయం ఏమంటే సగ్లర్లు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉంటారు పండుగల సమయంలో వారికి సన్మానాలు సత్కారాలు చేస్తూ ఉంటారు ఎక్కువ శాతం రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు రవాణా చేస్తుండగా మిగిలిన బియ్యాన్ని ముందుగానే ఒప్పందం చేసుకున్న రైస్ మిల్లులకు

తరలించి అక్కడ పాలిష్ పట్టించి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తుంటారు గతంలో బద్వేలు పట్టణంలో అధికారులు రెండు మూడు రైస్ మిల్లులో పాలిష్ పట్టిన రేషన్ బియ్యం పట్టుకున్న సందర్భాలు లేకపోలేదు ఇవి కేవలం నామమాత్రం

చర్యలే ప్రతినెల 300 నుంచి 350 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్మగ్లర్ల పరం అవుతుందంటే వారి నెట్వర్క్ ఏ స్థాయిలో ఉందో తెలిసిపోతుంది వారి అక్రమ సంపాదన కూడా కంప్యూటర్ లెక్కలు కూడా అందవని చెప్పాలి పైకి పెద్ద మనుషుల స్థాయిలో చలామణి అయ్యే ఆ స్మగ్లర్లు ఎవరు అనేది అందరికీ బాగా తెలుసు బద్వేల్ లో ఒక స్మగ్లర్ కేవలం సైకిల్ పై తిరుగుతూ పైకి బిల్డప్ ఇస్తుంటాడు దాదాపు ఐదు కోట్ల రూపాయలతో ఇప్పుడు ఇంటి నిర్మాణం బద్వేలు పట్టణంలో చేస్తున్నాడు ఇది కూడా అందరికీ బాగా తెలుసు కేవలం అక్రమ సంపాదన రేషన్ బియ్యం అక్రమ తరలింపు కారణంగానే ఇదంతా సాధ్యమైంది రేషన్ బియ్యం అక్రమ తరలింపు గురించి సంబంధిత అధికారి ప్రశ్నించేందుకు పలుమార్లు అధికారి సెల్ఫోన్ కు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు






# నేడు ప్రపంచ ధరణి దినోత్సవం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

నేడు ప్రపంచ ధరణి దినోత్సవం పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ హైస్కూల్లో హెచ్ఎం భాష మద్దిలేటి కృష్ణయ్య మాధవి రాజు ఉపాధ్యా బృందం మరియు విద్యార్థులతో కలిసి భూగోళ చిత్రపటాన్ని ఇప్పిస్తూ నేల తల్లిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలుపుతూ అమీర్ భాష విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నేడు ప్రపంచ ధరణి దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణతో భూమిని కాపాడుకుందాం మొక్కలను నాటుదాం పకృతిని కాపాడుకుందాం ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దాం కాలుష్యాన్ని నివారిద్దాం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా అపస్మా అధ్యక్షులు టి అమిర్ భాష మాట్లాడుతూ మనం జన్మించిన భూమి స్వర్గం కంటే గొప్పదన్న స్ఫూర్తిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటడం సంరక్షించుకోవడం ప్లాస్టిక్ వాడుకో తగ్గించి కాలుష్యాన్ని నివారించి మనం నివసిస్తున్న ఈ నేల తల్లిని ప్రేమించి బాధ్యతగా సంరక్షించే బాధ్యత అందరి పైన ఉంది మన ఆళ్లగడ్డను హరితగడ్డగా చేసేందుకు కృషి చేద్దాం పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం

# తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి గతంలో కష్టపడి పని చేశాం.


**ఉదయం న్యూస్ చాగలమర్రి**



తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి గతంలో కష్టపడి పని చేశాం. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసుకొని పోవడం కూడా మా ధర్మం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన మిత్ర Whatts app% గవర్నన్స్ మరియు శక్తి %ఖుజూజూ% ఇంటింటికి అవగాహనా ప్రోగ్రాం ని సచివాలయ సిబ్బంది కృష్ణ నాయక్, బాల ఉసెనయ్య లు 8వ వార్డ్ నందు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకి అవగాహనా కల్పించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోకెన్ పర్సన్ సల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్ల వర్షం బీభత్సం..


**దుంబ్రిగుడ ఏప్రిల్ 22(ఉదయం న్యూస్):**



మండలంలోని ఉదయం 9 గంటల నుంచి భీభత్సమైన ఎండలు కాస్తుండడంతో మండల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో వడగల్లు వర్షం బీభత్సం గా రావడంతో మండల ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. వడగళ్ల వర్షం ఉరుములు మెరుపులతో సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా కురవడంతో పలు ప్రాంత రహదారులు జలమయమయ్యాయి.

# ముదురాళ్ళపల్లె లో శ్రీదేవి , భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం రమణీయం - కమనీయం........

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం ముదురాళ్ళపల్లే గ్రామంలో పూజారి వెల్లాల సంపత్ కుమార్ శర్మ వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి నెల శ్రవణా నక్షత్రం సంధర్భంగా ఆలయములో కల్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహిస్తున్నామని ఆలయ పెద్దలు తెలిపారు.అనంతరం దేవాలయము చుట్టూ పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఆలయ పెద్దల ఆధ్వర్యములో ఉభయదారులకు శాలువ కప్పి పూల దండ వేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని పద్మావతి , ఉభయదాతలు రేనాటి బాలీశ్వర్ రెడ్డి ధర్మపత్ని ప్రభావతి , సింగా తనూజ , సింగా నాగేశ్వర్ రెడ్డి , నాయకంటి నందిని రెడ్డి , నాయకంటి మస్తాన్ రెడ్డి , ఆలయ పెద్దలు , గ్రామ భక్తులు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో విశ్వావశు నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించిన జిల్లా కోర్టు ఏపీపీ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో మంగళవారం న్యూస్ ఛానల్ రూపొందించిన నూతన తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని ఆళ్లగడ్డ జిల్లా కోర్టు ఏపీపీ బత్తిన శివప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రైమ్ 9 ఛానల్ విశేష వీక్షక ఆదరణ పొందిందని కొనియాడారు. నిరంతర వార్తా ప్రసారాలతోపాటు.. ఛానల్ రూపొందించిన 2025 క్యాలెండర్, నూతన తెలుగు సంవత్సరాది పంచాంగం అందరిని ఎంతో ఆకట్టుకున్నాయని ఏపీపీ శివప్రసాదరావు ప్రశంసించారు.

# రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఇష్టానుసారంగా వ్యవహరించే అధికారులపై చర్యలకు ఆదేశాలు మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే నేరుగా తనకి ఫోన్ చేయాలంటూ రైతులకు సూచన సోమవారం రాత్రి పొద్దుపోయే వరకు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డిఎండనకా, వాననక ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊపేక్షించేది లేదని ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారూ... వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం రాత్రి పొద్దుపోయే వరకు ఆయన పెద్దమందడి మండలంలోని వెల్టూర్, బలీద్ పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య, %జూఖఎం% కేంద్రాలను పరిశీలించారుఈ సందర్భంగా ఆయన రైతుల ట్రక్ షీట్లను పరిశీలించారుట్రక్ షీట్లలో తరుగు తీసినట్లుగా గమనించిన ఎమ్మెల్యే తరుగు ఎందుకు వచ్చిందని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో ఆయన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ రైతుకు నష్టం జరిగే పని చేయకూడదని నష్టం జరిగే పని చేసే వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆయన ఉన్నతాధికారులకు సూచించారు.తరుగు పేరుతో మిల్లర్లు ఇబ్బంది పెడితే తనకు నేరుగా ఫోన్ చేయాలంటూ స్వయంగా తానే వచ్చి మీ లారీలను అన్లోడ్ చేయిస్తానంటూ రైతులకు భరోసా కల్పించారు ఎమ్మెల్యే.తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసే రైస్ మిల్లర్లపై కొనుగోలు కేంద్రాలలో తూకాలలో తేడా చేసే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.




## మార్కెట్లోకి నియో ఆహార్ ఉత్పత్తులు

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న టియోనాట్ నియోకేర్ మార్కెట్లోకి నియో ఆహార్ పేరుతో మార్కెట్లోకి సరికొత్త పోషకాహార ఉత్పత్తులను తీసుకువచ్చింది. ఈ ఉత్పత్తులను సినీ నటుడు తనికెళ్ల భరణి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుచికి పోషక విలువలను జత చేయటంతో పాటు ఈ తరానికి తగ్గట్టుగా ఐదు నిమిషాల్లోనే ఆహారాన్ని సిద్ధం చేయటం నియో ఆహార్ ఉత్పత్తుల ప్రత్యేకత అని అన్నారు. సాంప్రదాయ రుచులతో పాటు ఆరోగ్యకరమైన పోషక విలువలను నియో ఆహార్ ఉత్పత్తులు కలిగి ఉంటాయని టియోనాట్ నియోకేర్ ఎండీ సత్య ప్రసాద్ తెలిపారు. ఫోర్టిఫైడ్ దాల్ మిక్స్, ఫోర్టిఫైడ్ వడ మిక్స్, ఫోర్టిఫైడ్ చోలే మిక్స్ వంటి పలు రకాలైన ఉత్పత్తులు నియో ఆహార్ ద్వారా అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య, మాజీ ఆర్టీఐ కమిషనర్ పి విజయ్ బాబు, మోడ్రన్ ఫుడ్ ఇండస్ట్రీస్ మాజీ సీఎండీ ఎంఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సహజవాయువు ప్రతికూలం

పసిడి జూన్ కాంట్రాక్టుకు ఈవారం రూ.93,349 వద్ద స్టాప్‌లాస్‌ను పెట్టుకొని లాంగ్ పొజిషన్లను కొనసాగించడం మంచి వ్యూహమే అవుతుంది. రూ.93,349 కంటే కిందకు వస్తేనే షార్ట్ పొజిషన్ల వైపు మొగ్గు చూపాలి.



పసిడి జూన్ కాంట్రాక్టుకు ఈవారం రూ.93,349 వద్ద స్టాప్‌లాస్‌ను పెట్టుకొని లాంగ్ పొజిషన్లను కొనసాగించడం మంచి వ్యూహమే అవుతుంది. రూ.93,349 కంటే కిందకు వస్తేనే షార్ట్ పొజిషన్ల వైపు మొగ్గు చూపాలి.

వెండి మే కాంట్రాక్టు ఈవారం సానుకూల ధోరణిలో చలిస్తే రూ.96,785 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.98,570బీ రూ.1,00,175 వరకు పెరిగే అవకాశం ఉంటుది. ఒకవేళ కిందకు వస్తే రూ.93,395 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.91,790బీ రూ.90,005 వరకు దిద్దుబాటు అవుతుందని అనుకోవచ్చు.

## ప్రాథమిక లోహాలు



రాగి ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం రూ.852.55 కంటే పైన చలిస్తే రూ.859.95బీ రూ.871.45 వరకు పెరిగే అవకాశం ఉంటుంది. అదేవిధంగా రూ.833.65 కంటే కిందకు వస్తే రూ.822.15బీ రూ.814.75 వరకు దిగిరావచ్చు.

సీసం ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం కిందకు వస్తే రూ.175.85 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.174.60బీ రూ.173 వరకు దిగివచ్చే అవకాశం ఉంటుంది. రూ.178.70 కంటే పైకి వెళ్తే రూ.180.85బీ రూ.183.35 వరకు పెరుగుతుందని భావించవచ్చు.

జింక్ ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం రూ.243.45 కంటే కిందకు వస్తే రూ.239.45బీ రూ.233.85కు దిగిరావచ్చు. అదేవిధంగా రూ.252.75 కంటే ఎగువకు వెళ్తే రూ.258.35బీ రూ.262.25 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.

అల్యూమినియం ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం సానుకూల ధోరణిలో చలిస్తే రూ.234.85 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.239.05బీ రూ.241.75 వరకు పెరిగే అవకాశం ఉంటుంది. ఒకవేళ రూ.228.05 స్థాయిని కోల్పోయి కిందకు వస్తే.. రూ.225.05బీ రూ.221.90 వరకు దిద్దుబాటు అవుతుందని భావించవచ్చు.

## ఇంధన రంగం




ముడి చమురు మే కాంట్రాక్టు ఈవారం రూ.5,260 కంటే కిందకు వస్తే రూ.5,041బీ రూ.4,921 వరకు దిగిరావచ్చు. ఒకవేళ రూ.5,599 కంటే పైన కదలాడితే రూ.5,719బీ రూ.5,938 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.

సహజవాయువు మే కాంట్రాక్టు ఈవారం రూ.315.15 కంటే ఎగువన ముగియకుంటే ప్రతికూల ధోరణి కొనసాగుతుందని భావించవచ్చు. అయితే రూ.279.85 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.266.25బీ రూ.244.65 వరకు దిగిరావచ్చు.

## వ్యవసాయ ఉత్పత్తులు



పసుపు మే కాంట్రాక్టుకు ఈవారం సానుకూల ధోరణి కొనసాగే అవకాశం ఉంది. అయితే రూ.14,646 దిగువన స్టాప్‌లాస్‌ను పరిగణించాలి. ఈ స్థాయి కంటే కిందకు వస్తే రూ.13,853బీ రూ.13,456కు దిగి వచ్చే అవకాశం ఉండటమే ఇందుకు కారణం. పత్తి క్యాండీ మే కాంట్రాక్టు ఈవారం రూ.54,616 కంటే కిందకు వస్తే రూ.54,203బీ రూ.53,996 వరకు దిగిరావచ్చు. ఒకవేళ రూ.55,236 కంటే పైకి వెళ్తే రూ.55,443బీ రూ.55,856 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.

# ప్రభుత్వ బ్యాంకుల షేర్లకు గిరాకీ!

**ఆర్‌బీఐ వరుస రేట్ల కోత నేపథ్యం**

**నెల రోజుల్లో 14% వరకు రాణింపు**




దిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ) షేర్ల వైపు మదుపర్లు ఆసక్తి కనబరుస్తున్నారు. నెల రోజుల కాలంలో ఇవి 14 శాతం వరకు రాణించడం ఇందుకు నిదర్శనం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వరసగా కీలక రేట్లను తగ్గించడం, సర్దుబాటు విధాన వైఖరికి మారడంతో ఈ షేర్లకు గిరాకీ పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీలోని 12 సంస్థల్లో 3 సంస్థలు- బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), కెనరా బ్యాంక్‌లు రెండంకెల ప్రతిఫలాన్ని పంచాయి. ఈ మూడు బ్యాంకుల షేర్లు దాదాపు నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీకి తగ్గట్లుగా పనితీరును కనబర్చాయి.. ఈ సూచీ నెల రోజుల కాలంలో 13 శాతం పెరిగింది. మరోవైపు ఇదే సమయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 6%, ఇండియన్ బ్యాంక్ 7%, పీఎన్‌బీ 9%, యూనియన్ బ్యాంక్ 6 శాతం చొప్పున పెరిగాయి. ఎన్‌ఎస్‌ఈ ప్రామాణిక సూచీ అయిన నిఫ్టీ-50 ప్రదర్శనతో (3%) పోలిస్తే ఇవి మెరుగ్గానే రాణించాయి.

నెల రోజుల కాలంలో పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ (పీఎస్‌బీ), యూకో బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ (ఐఓబీ) 32 శాతం వరకు డీలాపడ్డాయి.

ఏడాదికాలంలో నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 6 శాతం నష్టపోగా... ఇదే సమయంలో నిఫ్టీ- 50 సూచీ 7 శాతం లాభాన్ని పంచింది.

గత 12 నెలల కాలంలో ఎస్‌బీఐ (6%), ఇండియన్ బ్యాంక్ (10%) షేర్లు మినహా మిగతా పీఎస్‌బీల షేర్లు నష్టాల వైపే ఉన్నాయి. 54 శాతం వరకు డీలాపడ్డాయి. అత్యధికంగా పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూకో బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్, ఐఓబీ, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి.

**ఇదీ ఓ కారణమే..**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధింపుల నేపథ్యంలో అంతర్జాతీయ అనిశ్చితులు నెలకొనడంతో.. దేశీయ పరిస్థితులపై ఆధారపడే రంగాల కంపెనీల షేర్లపై మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ప్రధానంగా ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు.. కొన్ని రోజులుగా ఆ షేర్లు కనబరుస్తున్న పనితీరు ఆధారంగా అర్థం చేసుకోవచ్చు. అయితే ఎంపిక ఆధారంగానే పీఎస్‌బీ షేర్లలో కొనుగోళ్లు కనిపిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

# సూచీలు మరింత ముందుకే!

**అమెరికా టారిఫ్ ఆందోళనల తగ్గుముఖం నేపథ్యం**

**నిఫ్టీకి 24,500 పాయింట్ల వద్ద నిరోధం**

**బ్యాంకింగ్, ఎఫ్‌ఎమ్‌సీజీ షేర్లు రాణించే అవకాశం**

**విశ్లేషకుల అంచనాలు**

అమెరికా టారిఫ్‌ల ఆందోళనల ప్రభావం తగ్గుముఖం పట్టడంతో ఈవారం కూడా మన స్టాక్ మార్కెట్‌కు లాభాలు కొనసాగొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. జనవరి- మార్చి త్రైమాసికానికి కార్పొరేట్ కంపెనీలు విడుదల చేసే ఫలితాల ప్రభావం ఆయా షేర్లపై ఉండొచ్చు. ఎగుమతులపై ఎక్కువగా ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ కానందువల్ల యూఎస్ టారిఫ్‌ల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండదని చెబుతున్నప్పటికీ.. జీడీపీ వృద్ధి నెమ్మదించడంపై మదుపర్లలో ఆందోళన నెలకొంది. ఈ ప్రభావం ముమ్మందు మార్కెట్ సెంటిమెంటుపై ప్రభావం చూపించవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక నిఫ్టీ 50 కీలక నిరోధ స్థాయైన 23,800ను అధిగమించినందున.. ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. ఈ సూచీకి 24,500 పాయింట్ల వద్ద తదుపరి నిరోధాన్ని అంచనా వేస్తున్నారు. ఒకవేళ కిందకు వస్తే 23,300 పాయింట్ల వద్ద మద్దతు లభించొచ్చని చెబుతున్నారు. ఈవారంలో ఆయా రంగాల షేర్ల కదలికలపై విశ్లేషకుల అంచనాలు ఇలా..

ఐటీ రంగ షేర్లు ఈవారం తీవ్ర ఒడుదొడుకుల మధ్య కదలాడొచ్చు. ఈ రంగంలోని ప్రధాన కంపెనీల (హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఎల్‌టీఐమైండ్‌ట్రీ)తో పాటు ఎంఫసిస్ లాంటి మధ్య తరహా కంపెనీలు ఆర్థిక ఫలితాలను వెల్లడించనుండటమే ఇందుకు కారణం. గతవారం వెల్లడైన ఇన్ఫోసిస్ ఆర్థిక ఫలితాల ప్రభావమూ కనిపించవచ్చు.

సిమెంటు రంగ షేర్లకు ఈవారం లాభాలు రావచ్చు. అయితే జనవరి- మార్చి త్రైమాసికానికి కంపెనీలు ఫలితాలు ప్రకటించనుండటంతో లాభాలు పరిమితంగానే ఉండొచ్చు.

ఔషధ రంగ షేర్లు స్వల్ప శ్రేణిలో కదలాడొచ్చు. ఎగుమతుల కోసం అమెరికా విపణిపై దేశీయ ఔషధ రంగం ఎక్కువగా ఆధారపడి ఉన్నందున.. ఆ దేశ టారిఫ్‌లకు సంబంధించిన పరిణామాలను మదుపర్లు గమనించే అవకాశం ఉంది.




బ్యాంకింగ్ షేర్లు సానుకూలంగానే కదలాడొచ్చు. నిఫ్టీ బ్యాంక్ సూచీ 55,000 పాయింట్లను తాకే అవకాశం ఉంది. గతవారం ఆర్థిక ఫలితాలను వెల్లడించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యెస్ బ్యాంక్ షేర్లపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉంది.

ప్రభుత్వం మూలధన వ్యయ కేటాయింపులు పెంచిన నేపథ్యంలో భారీ యంత్రపరికరాల రంగంపై విశ్లేషకుల సానుకూల ధోరణి కొనసాగుతోంది.

అమెరికా టారిఫ్‌ల ప్రభావం నుంచి టెలికాం రంగం దూరంగా ఉండటంతో.. జనవరి- మార్చి త్రైమాసిక ఫలితాలు దిశానిర్దేశం చేస్తాయి. భారతీ ఎయిర్‌టెల్‌కొత్త గరిష్ఠ స్థాయిని అందుకోవచ్చు.

దేశీయ ఆర్థిక వ్యవస్థ వృద్ధి నెమ్మదించడం, అంతర్జాతీయంగా గిరాకీపై అమెరికా టారిఫ్‌లు ప్రభావం చూపించొచ్చనే ఆందోళనలతో లోహ రంగ షేర్లకు లాభాలు పరిమితంగానే ఉండొచ్చు. ఎఫ్‌ఎమ్‌సీజీ రంగ కంపెనీల షేర్లు ఈవారం సానుకూల ధోరణిలోనే కదలాడొచ్చు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, ఈ ఏడాది సాధారణానికి మించి వర్షపాతం నమోదు కావచ్చనే అంచనాలు ఉపకరించొచ్చు. అమెరికా టారిఫ్‌ల నుంచి కొంత ఊరట లభించొచ్చనే అంచనాల నేపథ్యంలో వాహన రంగ షేర్లు ఈవారం రాణించే అవకాశం ఉంది. చమురు రంగ కంపెనీల షేర్లకు ఈ వారం లాభాలు పరిమితంగానే ఉండొచ్చు.

## వాహన ఎగుమతులు 53 లక్షలు: సియామ్

దిల్లీ: మన దేశం నుంచి వాహన ఎగుమతులు గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 19 శాతం పెరిగి 53 లక్షలకు చేరాయని పరిశ్రమ సమాఖ్య సియామ్ వెల్లడించింది. ప్రయాణికుల వాహనాలు, ద్విచక్ర వాహనాలు, వాణిజ్య వాహనాలకు విదేశీ విపణుల్లో గిరాకీ బలంగా ఉండటంతోనే ఎగుమతులు పెరిగాయని పేర్కొంది. 2023-24లో 45,00,494 వాహనాలను మన దేశం నుంచి ఎగుమతి చేయగా, 2024-25లో 53,63,089కు పెరిగాయని వివరించింది.

ప్రయాణికుల వాహనాల ఎగుమతులు 6,72,105 నుంచి 15 శాతం పెరిగి 7,70,364కు చేరాయి.

యుటిలిటీ వాహనాల డిస్పాచ్‌లు 2,34,720 నుంచి 54 శాతం వృద్ధితో 3,62,160కు చేరాయి.

ద్విచక్ర వాహన ఎగుమతులు 34,58,416 నుంచి 21 శాతం పెరిగి 41,98,403కు చేరాయి.

త్రిచక్ర వాహన ఎగుమతులు 2 శాతం పెరిగి 3.1 లక్షలకు చేరాయి.

వాణిజ్య వాహనాల ఎగుమతులు 65,818 నుంచి 23 శాతం పెరిగి 80,986కు చేరాయి.

## అమెరికాకు కొన్ని రకాల కొరియర్ సేవలు నిలిపేసిన డీహెచ్‌ఎల్

దిల్లీ: జర్మనీకి చెందిన కొరియర్ సేవల దిగ్గజం డీహెచ్‌ఎల్ 800 డాలర్ల కంటే విలువైన ప్యాకేజీలను అమెరికాలో డెలివరీ చేయడాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ ప్రభుత్వం ప్రకటించిన టారిఫ్‌లు, చెకింగ్‌లు కఠినం కావడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించింది.

# 2024-25లో 84 లక్షల కొత్త డీమ్యాట్

## గ్రో, ఏంజెల్ వన్ ముందున్నాయ్

దిల్లీ: గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 84 లక్షలకు పైగా కొత్త క్రియాశీలక డీమ్యాట్ ఖాతాలు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ)లో తెరిచారు. ఏడాది క్రితంతో పోలిస్తే 20.5 శాతం వృద్ధి నమోదైంది. మొత్తం డీమ్యాట్ ఖాతాలు 4.92 కోట్లకు చేరాయి. ఈ వృద్ధికి ప్రధానంగా గ్రో, ఏంజెల్ వన్ డిజిటల్ బ్రోకరేజీలు దోహదపడ్డాయి. ఈ రెండు బ్రోకరేజీలే 57 శాతానికి పైగా కొత్త ఖాతాలను తెరవడం విశేషం.

గ్రో ఒక్కటే 34 లక్షల కొత్త ఖాతాలను తెరిపించింది. ఎన్‌ఎస్‌ఈ డీమ్యాట్ వృద్ధిలో దీని వాటా 40 శాతంగా ఉంది. 2024 మార్చిలో 95 లక్షల మంది క్రియాశీలక క్లయింట్లు గ్రో వద్ద ఉండగా, 2025 మార్చి నాటికి ఈ సంఖ్య 1.29 కోట్లకు చేరింది. వార్షిక ప్రాతిపదికన 36 శాతం వృద్ధి నమోదైంది. గ్రో మార్కెట్ వాటా 23.28 శాతం నుంచి 26.26 శాతానికి పెరిగింది.

ఏంజెల్ వన్ 14.6 లక్షల డీమ్యాట్ ఖాతాలను గత ఆర్థిక సంవత్సరంలో తెరిపించింది. ఎన్‌ఎస్‌ఈ మొత్తం వృద్ధిలో దీని వాటా 17.38 శాతంగా ఉంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో క్రియాశీలక వినియోగదార్ల సంఖ్య 75.7 లక్షలకు చేరింది. మార్కెట్ వాటా 15.38 శాతంగా నమోదైంది. గ్రో, ఏంజెల్ వన్ బ్రోకరేజీలు రెండూ కలిపి 48.6 లక్షల క్రియాశీలక డీమ్యాట్ ఖాతాలను ఎన్‌ఎస్‌ఈకి జత చేశాయి.



వీటితో పాటు జెరోధా 2024-25లో 5.8 లక్షల కొత్త ఖాతాలను తెరిపించింది. ఎన్‌ఎస్‌ఈ వృద్ధిలో దీని వాటా 7 శాతంగా నమోదైంది. మార్కెట్ వాటా 16 శాతంగా ఉంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై మదుపర్లకు విశ్వాసం పెరుగుతుండటంతో రెండు, మూడు, నాలుగో అంచె పట్టణాల్లోనూ మార్కెట్ వాటా పెరుగుతోందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మొబైల్ ఆధారిత, సరళ పెట్టుబడి అనుభవానికి మదుపర్లు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. సంప్రదాయ బ్రోకరేజీలు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ క్లయింట్ల సంఖ్య వార్షికంగా 36.78 శాతం పెరిగి 14.9 లక్షలకు చేరింది. మార్కెట్ వాటా 3 శాతంగా ఉంది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్ 3.65 శాతం వృద్ధితో 19.4 లక్షల క్రియాశీలక క్లయింట్లకు చేరింది. ధన్ 9.6 లక్షల మంది క్లయింట్లను కలిగి ఉంది.

కొత్త తరం ట్రేడర్ల నుంచి ఈ ప్లాట్‌ఫామ్‌పై ఖాతాలు ఎక్కువగా తెరుస్తుండటంతో 89 శాతం వృద్ధి నమోదైంది.

# రోజుకు 600 బంతులు ఎదుర్కొని..



14 ఏళ్ల వయసులో ఐపీఎల్ కాంట్రాక్టు దక్కించుకోవడమే గొప్ప విషయం. అలాంటిది రాజస్థాన్ రాయల్స్ తుది జట్టులో చోటు సంపాదించాడు వైభవ్ సూర్యవంశీ . శార్దూల్ ఠాకూర్ లాంటి అంతర్జాతీయ బౌలర్ బౌలింగ్‌లో తొలి బంతినే భారీ సిక్సర్‌గా మలిచి ఔరా అనిపించాడు. మెరుపు షాట్లతో అలరించిన అతడు.. తొలి ఇన్నింగ్స్‌తోనే రాజస్థాన్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాడు. అంతర్జాతీయ స్థాయి బౌలర్లను దీటుగా ఎదుర్కొనే సత్తా అతడికి ఇప్పటికిప్పుడు వచ్చింది కాదు. దాని వెనుక ఎంతో శ్రమ దాగుంది. రోజుకు 600 బంతులను ఎదుర్కొని కఠోరంగా నెట్స్‌లో సాధన చేసిన ఈ కుర్రాడు.. ఎలాంటి బంతులనైనా ఆడగల సామర్థ్యాన్ని సంపాదించాడు. 150 కి.మీ వేగంతో వచ్చే బంతులను ఎదుర్కొని రాటుదేలాడు.

బిహార్‌కు చెందిన సూర్యవంశీ క్రికెటర్‌గా ఎదగడం వెనుక అతడి నాన్న సంజీవ్ త్యాగం ఉంది. తన వ్యవసాయ భూమిని అమ్మి తనయుడిని క్రికెట్లో ముందుకు తీసుకెళ్లాడు. కోచ్ మనీశ్ ఓజా శిక్షణలో అతడు ఎంతో రాటుదేలాడు. తన తోటి పిల్లలు వీడియో గేమ్‌లు ఆడుకుంటుంటే తాను మాత్రం మైదానంలో ఎంతో శ్రమించేవాడు. బిహార్ వయసు విభాగాల టోర్నీల్లో సత్తా చాటడంతో రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రవిడ్ (%ఞ్ష్రబశ్రీ ణత్మీఖజఱు%) దృష్టిలో పడ్డాడు. మెగా వేలంలో ఏకంగా రూ.1.10 కోట్లు పెట్టి ఈ కుర్రాడిని దక్కించుకోవడంతో అందరూ ఎవరీ కుర్రాడు అని ఆసక్తి చూపించారు. ఐపీఎల్ కాంట్రాక్ట్ దక్కించుకున్న పిన్న వయస్కుడిగా నిలిచిన సూర్యవంశీ వైపు అనుమానంగా చూశారు. నిజంగా అతడికి 14 ఏళ్లు నిండలేదా అని ఆశ్చర్యపోయారు. కానీ ఈ కుర్రాడు ఇవేమీ పట్టించుకోలేదు. ఆట మీదే దృష్టిసారించాడు.

"ఎనిమిదేళ్ల వయసులో సూర్యవంశీని అతడి తండ్రి నా దగ్గరకు తీసుకొచ్చాడు. అతడి వయసు పిల్లల్లా కాకుండా చెప్పినట్లే ఆడగలగడం ఎంతో ఆశ్చర్యం కలిగించింది. స్టాన్స్, బ్యాక్‌లిఫ్ట్, ఫినిషింగ్ ముచ్చటగా అనిపించాయి. ఇవే సూర్యవంశీని మెరుగైన క్రికెటర్‌గా మలిచాయి. శార్దూల్ బౌలింగ్‌లో అతడు బలంతో సిక్స్ కొట్టాడని అంతా అనుకుంటారు. కానీ బ్యాట్ స్వింగ్, శరీర కదలిక, టైమింగ్ వల్లే ఆ షాట్ ఆడగలిగాడు. అయిదేళ్ల పాటు రోజుకు 600 బంతులను ఎదుర్కొన్న కఠోర శ్రమ అతడి షాట్ వెనుక ఉంది. అతడి వయసు పిల్లలు రోజుకు వందలోపే బంతులు ఆడతారేమో.. కానీ సూర్యవంశీ వందల కొలదీ బంతులను ఆడడం గొప్ప విషయం. ఆ ప్రాక్టీస్ వీడియోలు యూట్యూబ్‌లోనూ పెట్టా. క్రికెట్ అంటే అతడికి ఎంత ప్రేమంటే బరువు పెరుగుతున్నాడని తనకెంతో ఇష్టమైన పిజ్జాలను తినడం ఆపేశాడు. ప్రొటీన్ కోసం మటన్ మాత్రమే తింటున్నాడు" అని కోచ్ మనీశ్ ఓజా చెప్పాడు.

---

**పంజాబ్ పరాజయం**

**రాణించిన పడిక్కల్, కృనాల్, సుయశ్**



# బెంగళూరు అయిదో విజయం

ముల్లన్‌పుర్: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదరగొట్టింది. గత మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకుంది. ఆదివారం బెంగళూరు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట పంజాబ్ 6 వికెట్ల నష్టానికి 157 పరుగులే చేయగలిగింది. కృనాల్ (2/25), సుయశ్ శర్మ (2/26), భువనేశ్వర్ (0/26) ఆ జట్టుకు కళ్లెం వేశారు. ప్రభ్‌సిమ్రన్ (33బీ 17 బంతుల్లో 5ఐ4, 1ఐ6), శశాంక్ సింగ్ (31 నాటౌట్‌బీ 33 బంతుల్లో 1ఐ4) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' విరాట్ కోహ్లి (73 నాటౌట్‌బీ 54 బంతుల్లో 7ఐ4, 1ఐ6), పడిక్కల్ (61బీ 35 బంతుల్లో 5ఐ4, 4ఐ6) మెరవడంతో లక్ష్యాన్ని ఆర్సీబీ 18.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది.

కోహ్లి కడవరకూ..: బెంగళూరు ఛేదనలో ఇన్నింగ్స్‌కు కోహ్లి వెన్నెముకగా నిలవగా.. ధనాధన్ ఇన్నింగ్స్‌తో పడిక్కల్ ఆ జట్టు పనిని తేలిక చేశాడు. స్వల్ప స్కోరును కాపాడుకోవడానికి పంజాబ్ అద్భుతమేమీ చేయలేదు. తొలి ఓవర్లోనే సాల్ట్‌ను ఔట్ చేసినా ఆ జట్టుకు సంతోషించడానికేమీ లేకపోయింది. కోహ్లి, పడిక్కల్ సాధికారిక బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌ను నడిపించారు. ఛేదనలో దిట్ట అయిన కోహ్లి ముచ్చటైన షాట్లతో అలరించాడు. యాన్సెన్ ఓవర్లో రెండు బంతులను బౌండరీ దాటించాడు. మరోవైపు పడిక్కల్ మరింత ధాటిగా ఆడాడు. ఫోర్లు, సిక్స్‌లతో వేగంగా పరుగులు రాబట్టాడు. ఇక కోహ్లి.. లక్ష్యం అందుబాటులోనే ఉండడంతో అవసరానికి తగినట్లు ఆడాడు. పవర్‌ప్లే లోపు 5 బౌండరీలు కొట్టిన అతడు.. ఆ తర్వాత ఎదుర్కొన్న 24 బంతుల్లో ఒక్క బౌండరీ కొట్టకపోవడం గమనార్హం. అతడు స్ట్రైక్ రొటేట్ చేస్తూ.. చెలరేగుతున్న పడిక్కల్‌కు సహకరించాడు. 30 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్న పడిక్కల్.. హర్‌ప్రీత్ బ్రార్ (1/27) వేసిన 13వ ఓవర్లో ఔట్ కావడంతో రెండో వికెట్ భాగస్వామ్యానికి 103 పరుగుల వద్ద తెరపడింది. అయితే చక్కని బ్యాటింగ్‌ను కొనసాగించిన కోహ్లి.. ఎలాంటి తడబాటుకు అవకాశం ఇవ్వకుండా రజత్ పాటీదార్ (12), జితేశ్ శర్మ (11 నాటౌట్)తో కలిసి ఆర్సీబీని విజయ తీరాలకు చేర్చాడు. 43 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్న కోహ్లి.. ఆ తర్వాత రెండు ఫోర్లు, ఓ సిక్స్ కొట్టాడు.

పంజాబ్ కట్టడి: బెంగళూరు స్పిన్నర్లు కృనాల్ పాండ్య, సుయశ్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పంజాబ్ తక్కువ స్కోరుకే పరిమితమైంది. కాస్త మందకొడిగా ఉన్న పిచ్‌పై ఆర్సీబీ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. నిజానికి పంజాబ్ ఆరంభం బాగానే ఉంది. ప్రభ్‌సిమ్రన్, ప్రియాంశ్ (22బీ 15 బంతుల్లో 3ఐ4, 2ఐ6) చెలరేగడంతో ఆ జట్టు 4 ఓవర్లలో 41/0తో నిలిచింది. కానీ ఆ తర్వాత ఇన్నింగ్స్ గతి తప్పింది. కృనాల్ రంగ ప్రవేశంతో పరిస్థితి మారిపోయింది. అయిదో ఓవర్లో ప్రియాంశ్‌ను ఔట్ చేసిన అతడు.. తన తర్వాతి ఓవర్లో ప్రభ్‌సిమ్రన్‌ను కూడా వెనక్కి పంపాడు. కెప్టెన్ శ్రేయస్ (6)ను షెఫర్డ్ ఎక్కువ సేపు నిలువనివ్వలేదు. సమన్వయ లోపంతో 9వ ఓవర్లో నేహాల్ వధేరా (5) రనౌట్ కావడంతో పంజాబ్ 76/4తో చిక్కుల్లో పడింది. ఇంగ్లిస్ (29), శశాంక్ సింగ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. 13 ఓవర్లలో 111/4తో నిలిచింది పంజాబ్. కానీ ఆర్సీబీ బౌలర్లు చక్కని బౌలింగ్‌తో ఆ జట్టును కట్టి పడేశారు. పంజాబ్ ఆఖరి ఏడు ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 46 పరుగులే చేయగలిగింది. సుయశ్ 14వ ఓవర్లో ఇంగ్లిస్, స్టాయినిస్ (1) లను ఔట్ చేయడం ద్వారా పంజాబ్‌ను గట్టిదెబ్బతీశాడు. శశాంక్, యాన్సెన్ (25 నాటౌట్) ఆఖరి వరకు క్రీజులో ఉన్నా.. బ్యాట్ ఝుళిపించలేకపోయారు. చివరి 4 ఓవర్లలో పంజాబ్‌కు 28 పరుగులు మాత్రమే వచ్చాయి. భువనేశ్వర్, హేజిల్‌వుడ్.. బ్యాటర్లను స్వేచ్ఛగా ఆడనివ్వలేదు.

---



**రోహిత్ దంచాడు.. సూర్య మెరుపులు**

# ముంబయి చేతిలో చెన్నై చిత్తు

ముంబయి: ఐపీఎల్-18లో ఆలస్యంగా జోరందుకున్న ముంబయి.. హ్యాట్రిక్ విజయం సాధించింది. ఆదివారం బంతితో చెన్నైని కట్టడి చేసి.. బ్యాట్‌తో మెరుపులు మెరిపించి ఘనంగా గెలిచింది. మొదట చెన్నై 5 వికెట్లకు 176 పరుగులు చేసింది. శివమ్ దూబె (50బీ 32 బంతుల్లో 2ఐ4, 4ఐ6), రవీంద్ర జడేజా (53 నాటౌట్‌బీ 35 బంతుల్లో 4ఐ4, 2ఐ6) రాణించారు. అరంగేట్రంలోనే ఆయుష్ మాత్రే (32బీ 15 బంతుల్లో 4ఐ4, 2ఐ6) సత్తా చాటాడు. బుమ్రా (2/25) ఆకట్టుకున్నాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రోహిత్‌శర్మ (76 నాటౌట్‌బీ 45 బంతుల్లో 4ఐ4, 6ఐ6), సూర్యకుమార్ (68 నాటౌట్‌బీ 30 బంతుల్లో 6ఐ4, 5ఐ6) చెలరేగడంతో ముంబయి 15.4 ఓవర్లలో ఒక వికెటే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

రోహిత్, సూర్య ధనాధన్: ఛేదనలో రోహిత్ శర్మ ఆటే హైలైట్. ఈ సీజన్లో ఒక్కసారి మాత్రమే 20పైన స్కోరు చేసిన రోహిత్ చెన్నైపై చెలరేగిపోయాడు. తన శైలిలో షాట్లు ఆడి ముంబయిని విజయపథంలో నడిపించాడు. ఆరంభం నుంచి సిక్స్‌లతో అదరగొట్టిన రోహిత్.. ఖలీల్ వేసిన మూడో ఓవర్లో సిక్స్, 2 ఫోర్లతో 14 పరుగులు రాబట్టాడు. మరో ఓపెనర్ రికిల్టన్ (24బీ 19 బంతుల్లో 3ఐ4, 1ఐ6) కూడా ధాటిగా ఆడడంతో పవర్‌ప్లే ఆఖరికి ముంబయి 62/0తో లక్ష్యం దిశగా దూసుకెళ్లింది. రికిల్టన్‌ను జడేజా ఔట్ చేసినా.. రోహిత్, సూర్యకుమార్ జోరు కొనసాగించారు. ఈ క్రమంలోనే రోహిత్ 33 బంతుల్లో అర్ధసెంచరీ అందుకున్నాడు. మరోవైపు సూర్య (%ూబతీము ఖబమొతీ్ఖుముజ%) అదిరే షాట్లు ఆడాడు. నూర్ అహ్మద్ బౌలింగ్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో స్కోరుబోర్డు పరుగులెత్తించాడు. 26 బంతుల్లోనే సూర్య అర్ధసెంచరీ పూర్తయింది. 50 తర్వాత లభించిన రెండు జీవనదానాలను ఉపయోగించుకున్న రోహిత్ మరింత చెలరేగాడు. సూర్య కూడా ఎక్కడా తగ్గలేదు. ఇద్దరూ పోటీ పడి సిక్సర్లు బాదడంతో ముంబయి 26 బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకుంది.

నిలిచిన దూబె, జడేజా: అంతకుముందు చెన్నై ఇన్నింగ్స్ నెమ్మదిగా మొదలైంది. రచిన్ రవీంద్ర (5), షేక్ రషీద్ (19బీ 20 బంతుల్లో 1ఐ4) దూకుడుగా ఆడలేకపోవడంతో 3 ఓవర్లకు 16 పరుగులే చేయగలిగింది. మూడో ఓవర్లో చెన్నైకి తొలి బౌండరీ లభించింది. రచిన్‌ను అశ్వని కుమార్ ఔట్ చేయడంతో చెన్నైకి ఎదురుదెబ్బ తగిలింది. ఈ స్థితిలో 17 ఏళ్ల ఆయుష్ మాత్రే (%ూఎబంష్ట వీష్ట్రఫ్తీవ%) అదరగొట్టాడు. అశ్వని కుమార్ బౌలింగ్‌లో అతడు వరుసగా 4, 6, 6 అందుకున్నాడు. మణికట్టు సాయంతో మిడ్ వికెట్ మీదగా మెరుపు సిక్స్ కొట్టాడు. దీంతో సీఎస్కే ఇన్నింగ్స్‌కు ఊపు వచ్చింది. ఆయుష్ బాదుతున్నా... ఇంకోవైపు రషీద్ సింగిల్స్‌కే పరిమితమయ్యాడు. ఓవర్ తేడాతో ఆయుష్, రషీద్ ఔటైపోవడంతో ఆ జట్టు 8 ఓవర్లకు 63/3తో ఇబ్బందుల్లో పడింది. ఈ స్థితిలో జడేజా, శివమ్ దూబె నిలిచారు. ఆరంభంలో వీళ్లిద్దరూ షాట్లు ఆడలేక తీవ్రంగా ఇబ్బంది పడగా.. 11 ఓవర్లకు స్కోరు 73 పరుగులే. అయితే కుదురుకున్నాక ఇద్దరూ దూకుడు పెంచారు. ముఖ్యంగా దూబె రెచ్చిపోయాడు. అశ్వనికుమార్ వేసిన 16వ ఓవర్లో 3 సిక్స్‌లు, ఫోర్ బాదడంతో 24 పరుగులొచ్చాయి. 16 ఓవర్లకు 142/3తో చెన్నై భారీ స్కోరుతో ఇన్నింగ్స్ ముగించేలా కనిపించింది. దూబెతో పాటు ధోని (4) వెనుదిరగడంతో అనుకున్నదానికంటే తక్కువ స్కోరే చేయగలిగింది. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో సిక్స్, ఫోర్ కొట్టిన జడేజా .. అర్ధసెంచరీ అందుకోవడమే కాక స్కోరు 170 దాటించాడు.



---

# హైకోర్టును ఆశ్రయిస్తా



దిల్లీ: ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు తన పేరును తొలగించాలన్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయిస్తానని భారత జట్టు మాజీ కెప్టెన్, హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) మాజీ అధ్యక్షుడు మహ్మద్ అజహరుద్దీన్ తెలిపాడు. హెచ్‌సీఏ అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య నిర్ణయం పట్ల అజహర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. "కచ్చితంగా చట్టపరమైన సహాయం తీసుకుంటా. ఈ ఉత్తర్వులు నిలిపివేయాలని హైకోర్టును ఆశ్రయిస్తా. భారత మాజీ కెప్టెన్ పేరు తొలగించమని చెప్పడం సిగ్గుచేటు. అంబుడ్స్‌మన్ పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ముగిసింది. ఆయన పదవీకాలన్ని పొడిగించలేదు. వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లో మాత్రమే ఈ నిర్ణయం తీసుకునే అధికారం ఉంటుంది. ఇప్పటి వరకు ఏజీఎం జరగలేదు. తమ జీవితంలో ఎప్పుడూ బ్యాట్ పట్టుకోని హెచ్‌సీఏలోని కొంతమంది నావైపు వేలెత్తి చూపిస్తున్నారు" అంటూ అజహర్ వ్యాఖ్యానించాడు. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజహర్ ఉన్నప్పుడు నార్త్ స్టాండ్‌కు తన పేరును పెట్టుకోవడం సరికాదని.. ఇది పరస్పర విరుద్ధ ప్రయోజనాల కిందకి వస్తుందంటూ జస్టిస్ ఈశ్వరయ్య తీర్పు వెలువరించారు. స్టాండ్‌కు అజహర్ పేరును తొలగించడంతో పాటు మ్యాచ్ టిక్కెట్లపైనా ఆ ప్రస్తావన లేకుండా చర్యలు తీసుకోవాలంటూ హెచ్‌సీఏను ఆదేశించారు.

---

# ఏడుగురు అథ్లెట్లపై నాడా సస్పెన్షన్

## రమేశ్ సహా ముగ్గురు కోచ్‌లపైనా వేటు

దిల్లీ: జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) ఏడుగురు అథ్లెట్లు, ముగ్గురు కోచ్‌లపై చర్యలు తీసుకుంది. డోపింగ్ పరీక్షలను తప్పించుకున్న అథ్లెట్లు.. వారికి సహకారం అందించిన కోచ్‌లపై సస్పెన్షన్ విధించింది. నాడా విడుదల చేసిన డోపింగ్ క్రీడాకారుల జాబితాలో పారస్ సింఘాల్, పూజ రాణి, షణ్ముగ శ్రీనివాస్, ప్రత్యూష, శుభం మహరా, కిరణ్, జ్యోతి ఉన్నారు. ఏడుగురు అథ్లెట్లతో పాటు భారత జూనియర్ జట్టు చీఫ్ కోచ్ నాగపురి రమేశ్.. మరో ఇద్దరు శిక్షకులు కరమ్‌వీర్‌సింగ్, రాకేశ్‌ల పేర్లను ఈ జాబితాలో నాడా చేర్చింది. హైదరాబాద్‌లోని భారత క్రీడాప్రాధికార సంస్థ (సాయ్)లో నాడా పంపిన డోప్ కలెక్షన్ అధికారుల (డీసీఓ) ముందుకు రాకుండా ఇద్దరు అథ్లెట్లకు సహాయం చేశారన్నది రమేశ్‌పై అభియోగం. "నేను తప్పుడు పనులు చేయలేదు.. చేసేవారిని ప్రోత్సహించలేదు. తెలుగు రాష్ట్రాల్లోని పేద ప్రతిభావంతులకు జీవితాంతం సేవ చేస్తా" అని రమేశ్ ఈ సందర్భంగా వివరణ ఇచ్చాడు.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# నన్ను కలిసే టైమ్ నీకు ఉండదన్నారు..





విలక్షణ నటనతో అన్ని భాషల్లోనూ అగ్రనటుడిగా ఎదిగారు ప్రకాష్‌రాజ్. పెద్ద సినిమాలైనా, చిన్నసినిమాలైనా కీలక పాత్ర ఉందంటే దర్శక నిర్మాతలు ముందుగా ఆయనవైపే చూస్తారు. అయితే అందివచ్చిన అవకాశాలను చేజేతులా పుచ్చుకుని అగ్రనటుడిగా ఎదిగారు. అయితే ప్రకాష్‌రాజ్ ఈ స్థాయికి వస్తారని ఎప్పుడో చెప్పారట ఓ సీనియర్ హీరో. ఆయన మరెవరో కాదు అందాల నటుడు శోభన్‌బాబు. అవును ఈ విషయాన్ని ప్రకాశ్‌రాజ్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

తన నటనతోనే కాదు, అందంతోనూ ఆనాటి అమ్మాయిల హృదయాలను దోచిన నటుడు శోభన్‌బాబు. అందుకే ఆయన్ని అందరూ 'సోగ్గాడు' అని పిలిచేవారు. ఆ కాలంలో హీరోయిన్లు ఆయనతో ఒక్క సినిమాలో అయినా నటించాలని ఉవ్విళ్లూరేవారు. వందల చిత్రాలు చేసిన అనుభవం ఆయన సొంతం. ఎంతోమంది నటులు శోభన్‌బాబు సినిమాలతోనే పరిచయమయ్యారు. అలాంటి అగ్రనటుడు ఎదుటి వ్యక్తిలో ఎలాంటి ప్రతిభ ఉందో కనిపెట్టకుండా ఎలా ఉంటారు. ఈ నేపథ్యంలోనే ప్రకాష్‌రాజ్ పెద్ద నటుడు అవుతారని ఎప్పుడో 30 ఏళ్ల క్రితమే ఆయన ఊహించి ఇదే విషయాన్ని ప్రకాశ్‌రాజ్‌కే చెప్పారంట.

'1995లో వచ్చిన 'దొరబాబు' సినిమాలో నేను శోభన్‌బాబు గారితో కలిసి నటించాను. అప్పుడప్పుడే ఇండస్ట్రీలోకి వచ్చినవాణ్ణి కావడంతో కాస్త అత్యుత్సాహంతో ఉండేవాణ్ణి. యాక్షన్ సన్నివేశాల్లో నా ఆవేశం చూసి ప్రకాష్.. నటనే కదా, ఎందుకంత తొందర, కాస్త నిదానం అని చెప్పేశారు. ఓ రోజు ఆయన నన్ను దగ్గరికి పిలిచి 'ప్రకాష్ నువ్వు రెండేళ్ల తర్వాత నన్ను మళ్లీ మీట్ అవ్వు అన్నారు. అందేటి గురువుగారు రెండేళ్ల తర్వాత కలవమని ప్రత్యేకంగా ఇప్పుడు చెబుతున్నారు. మీరు చెప్పినట్లే కచ్చితంగా కలుస్తా అని అన్నాను. ఆయనప్పుడు నువ్వు నన్ను కలవలేవు. ఎందుకంటే అప్పటికి నువ్వు చాలా బిజీ ఆర్టిస్టువి అయిపోతావ్ అని చెప్పారు. 'ఆయన చెప్పినట్టుగానే రెండేళ్ల తర్వాత నేను చాలా బిజీ అయిపోయాను. ఆయన ఎదురైనప్పుడు గురువుగారూ, మీరు చెప్పిందే నిజమైంది, మిమ్మల్ని కలవలేకపోయాను. అంత బిజీగా ఉన్నా' అని చెప్పా. నీ టాలెంట్ చూసే ఆ రోజు ఆ మాట చెప్పా. ఆయన ఆశీర్వాదం తోనే ఇక్కడికి వరకు వచ్చాను' అంటూ శోభన్ బాబుతో తనకున్న అనుబంధా న్ని గుర్తుచేసుకున్నారు ప్రకాశ్‌రాజ్.

# మైండ్ సెట్ మార్చుకోండి..



నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'అర్జున్ S/O వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సీనియర్ నటి విజయశాంతి కీలక పాత్రలో నటించింది. శుక్రవారం ఏప్రిల్ 18న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అయింది. తల్లీ కొడుకుల సెంటిమెంట్ నేపథ్యంలో ఈ ఎమోషనల్ యాక్షన్ డ్రామా తెరకెక్కింది. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. అదే సమయంలో ఓ వర్గం ప్రేక్షకుల నుంచి నెగెటివ్ టాక్ వచ్చింది. దీనిపై తాజాగా విజయశాంతి స్పందించారు. వాంటెడ్ గా నెగెటివ్ చేస్తున్నారుని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమా సక్సెస్ మీట్ ని హైదరాబాద్ లో నిర్వహించారు. దీనికి కళ్యాణ్ రామ్, విజయశాంతి, శ్రీకాంత్ తో సహా ఇతర నటీనటులు, దర్శక నిర్మాతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ.. "సినిమా గురించి రివ్యూలలో మంచి మాటలు రాసిన వారందరికీ ధన్యవాదాలు. రెండు రాష్ట్రాల ప్రజలకు ప్రాదాభివందనాలు. ఈ సినిమా ఇంత మంచి హిట్ అయిదంటే ఆ క్రెడిట్ అంటా ప్రజలకే ఇవ్వాలి. జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. ఈ సినిమాలోని క్లైమాక్స్ ని ఇంకో హీరో అయితే కచ్చితంగా ఒప్పుకునేవాడు కాదు. ఫ్యాన్స్ ఒప్పుకుంటారా? ఇమేజ్ ఏమైపోతుంది? అని రకరకాల ఆలోచనలు చేస్తారు. కానీ కళ్యాణ్ రామ్ అంత రిస్క్ చేసుకొని ఆ సీక్వెన్స్ చేసాడు. ఆయనకు నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాలి. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణులకు థ్యాంక్స్" అని అన్నారు.

"దేవుడి దయ వల్ల ఈ సినిమా ప్రజలకి నచ్చింది. అందరూ ఫోన్ చేసి సినిమా చాలా బాగుందని చెబుతున్నారు. మన ఎంత కష్టపడినా, దానికి తగ్గ రిజల్ట్ వచ్చినప్పుడు చాలా ఆనందంగా ఉంటుంది. మహిళలు ఈ సినిమాని బాగా ఆదరిస్తున్నారు. ఒక తల్లి కోసం చేసిన సినిమా ఇది. రోజు రోజుకూ ఈ సినిమా గ్రాఫ్ పెరుగుతూ వెళ్తోంది. కొంతమంది డిస్టర్బ్ చేయడానికి రెడీగా ఉంటారు. అది వాళ్ళ సంస్కారం. దానికి మనం ఏం చేయలేం. దాన్ని శాడిజం అంటారో ఇంకేమంటారో నాకు తెలియదు. కొన్ని కోట్లు ఖర్చు చేసి సినిమాలు చేస్తున్న నిర్మాతలకు, కష్టపడి చేస్తున్న హీరోలకి, టెక్నిషియన్స్ కి అది చిన్న అసౌకర్యం కలిగించే విషయం అవుతుంది. ఎవరినైనా ఇలా బాధ పెట్టడం కరెక్ట్ కాదు"

"కొందరు వాంటెడ్ గా నెగెటివ్ చేస్తున్నారు. నేను చూస్తున్నాను. వింటున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. ఏ హీరో సినిమా అయినా సరే ఇలా నెగెటివ్ గా మాట్లాడటం మంచిది కాదు. సినిమా ఆడాలని మేమంతా కోరుకుంటాం. బాగున్న సినిమాకి బాలేదని, బాలేని సినిమాకి బాగుందని రాస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. ఎవరెవరు ఈ తప్పులు చేసున్నారో వారంతా దయచేసి మైండ్ సెట్ మార్చుకోండి. ఇండస్ట్రీని బ్రతకనివ్వండి. చిన్న సినిమా అయినా, పెద్ద సినిమా అయినా.. ఎన్నో ఆశలతో ఇండస్ట్రీకి వస్తారు. వారిని ఆశీర్వదించండి. సినిమా నచ్చకపోతే వదిలేయండి"

"సినిమాని ఖూనీ చేయాలని కొంతమంది దృష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయి. వాళ్ళకి నేను వార్నింగ్ ఇస్తున్నా.. ఇలాంటివి ఆపండి. థియేటర్లో ప్రేక్షకులు అద్భుతంగా ఉందని పాజిటివ్ గా చెబుతున్నప్పుడు, మీకు నెగెటివ్ గా మాట్లాడి పైశాచిక ఆనందం పొందవద్దు. మనస్ఫూర్తిగా దీవించడం నేర్చుకోండి. మీ వెనకాల ఎవరైనా గెలుకుతూ, మైండ్ వాష్ చేస్తూ ఉంటే.. వారికి చెంచాగిరి చేసుకోండి. కానీ సినిమాని నాశనం చేయాలని ట్రై చేయకండి. ఇది మంచి పద్ధతి కాదు. అలాంటి వారిని జీవితంలో క్షమించకూడదు. అందుకే ఈ చీప్ పనులు మానుకొని, కంట్రోల్ లో ఉండండి. సినీ ఇండస్ట్రీని బ్రతికించండి" అని విజయశాంతి ఘాటుగా మాట్లాడారు.



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ 'దేవర' సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం 'పెద్ది' చిత్రంలో రామ్ చరణ్ సరసన హీరోయిన్ గా నటించింది. ఏ విషయాన్నైనా నిర్భయంగా మాట్లాడే జాన్వీ.. ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ పీరియడ్ అనుభవం గురించి మాట్లాడింది. మహిళలు నెలసరి సమయంలో మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారని, తాను కూడా విపరీతమైన పెయిన్ అనుభవిస్తానని తెలిపింది.

పీరియడ్స్ అనేవి స్త్రీలలో ప్రతి నెల జరిగే ఒక సహజ ప్రక్రియ. నెలసరి సమయంలో మహిళలు శారీరకంగా, మానసికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటారు. అది నేచురల్ గా జరిగే విషయమే అయినప్పటికీ.. నెలసరి సమస్య గురించి ఓపెన్ గా మాట్లాడటానికి సంకోచిస్తుంటారు. సిగ్గుపడుతుంటారు. కానీ ఇటీవల కాలంలో పలువురు హీరోయిన్లు బహిరంగంగా తమ పీరియడ్స్ అనుభవాన్ని వెల్లడిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కూడా నెలసరి సమస్యపై ఓపెన్ గా మాట్లాడింది. తనకు కూడా పీరియడ్ మూడ్ స్వింగ్స్ ఉన్నాయని, ఆ పెయిన్ అనుభవించేవారికి మాత్రమే అది తెలుస్తుందని తెలిపింది. జాన్వీ కపూర్ ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ పీరియడ్ అనుభవాన్ని పంచుకుంది. తనకు పీరియడ్స్ టైంలో విపరీతమైన మూడ్ స్వింగ్స్ వస్తాయని, తన మాట తీరుని బట్టి తాను నెలసరిలో ఉన్నానని ఎదుటి వారికి అర్థమైపోతుందని చెప్పింది. తాను మాట్లాడే విధానాన్ని బట్టే నెలసరి సమయమా అని అడుగుతారని, ఆ ప్రశ్న అడిగే విధానమే ఒక్కోసారి బాధను కలిగిస్తుందని తెలిపింది. పీరియడ్ పెయిన్ ను అర్థం

# నెలసరి ఇబ్బందిపై జాన్వీ కామెంట్స్

చేసుకున్నవాళ్లు మాత్రం రెస్ట్ తీసుకోమని సలహాలిస్తారని చెప్పింది.

నెలసరి బాధ అనుభవించేవారికి మాత్రమే తెలుస్తుందన్నారు జాన్వీ కపూర్. పీరియడ్స్ సమయంలో మహిళలు పడే బాధను వర్ణించలేమని, ఆ బాధను పురుషులు ఒక్క నిమిషం కూడా భరించలేరని చెప్పింది. ఒకవేళ మగవాళ్లకు పీరియడ్స్ వస్తే ఆ పెయిన్ కి ఎన్ని అణు యుద్ధాలు జరిగేవో అని జాన్వీ వ్యాఖ్యానించింది. ఎప్పుడైనా సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పుడు పీరియడ్స్ వస్తే ఆ పెయిన్ పెద్దగా అనిపించడం లేదని.. కానీ అదే ఇంట్లో ఫ్రీగా ఉన్నప్పుడు, ఏదైనా యాడ్ షూటింగ్ లేదా ఈవెంట్ కి వెళ్ళినప్పుడు మాత్రం చాలా పెయిన్ గా అనిపిస్తుందని జాన్వీ తెలిపింది.

పీరియడ్ మూడ్ స్వింగ్స్ కారణంగా కండరాల నొప్పి వచ్చినట్లు అనిపించిందని, ఒకానొక దశలో ముక్కు నుంచి రక్తం కారేదని, ఒకసారి పార్టీలో ఉన్నప్పుడు విపరీతంగా రక్తం కారిందని జాన్వీ కపూర్ వెల్లడించింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది ఓల్డ్ వీడియో అయినప్పటికీ, ఇప్పుడు మళ్ళీ చక్కర్లు కొడుతోంది. నెలసరి గురించి ఓపెన్ గా, ఇంత ధైర్యంగా మాట్లాడిందని నెటిజన్లు జాన్వీని ప్రశంసిస్తున్నారు. దివంగత అతిలోక సుందరి కూతురు జాన్వీ కపూర్.. 'దఢక్' సినిమాతో హీరోయిన్ గా బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. 'దేవర 1' చిత్రంతో టాలీవుడ్ లోప్ అడుగుపెట్టింది. జూనియర్ ఎన్టీఆర్ సరసన తంగం పాత్రలో అలరించింది. ఇప్పుడు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. అలానే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' 'పరం సుందరి' వంటి రెండు హిందీ చిత్రాలు చేస్తోంది.

# అరడజను చిత్రాలు
# లైన్లో పెట్టిన కార్తి..

కోలీవుడ్ స్టార్ సూర్య తమ్ముడిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినా తమిళ, తెలుగు ఇండస్ట్రీల్లో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు కార్తి. తొలిచిత్రం 'యుగానికి ఒక్కడు' తోనే తానేంటో నిరూపించుకుని తర్వాత ఆవారా, ఖాకీ, ఖైదీ, సర్దార్, ఊపిరి చిత్రాలతో ఓ రేంజ్‌కి వెళ్లాడు. ముఖ్యంగా ఖైదీ, సర్దార్ చిత్రాలు ఆయన కెరీర్లోనే ఓ మైలురాయిగా నిలిచిపోయాయి. ఇక తొలిసారి తెలుగులో యాక్ట్ చేసిన 'ఊపిరి'లో నాగార్జున కలిసి పోటాపోటీగా నటించాడు. ఈ మధ్యలో వచ్చిన కార్తీ 25వ చిత్రం 'జపాన్' మాత్రం డిజాస్టర్ కాగా... ఆ తర్వాత వచ్చిన 'సత్యం సుందరం' మూవీలో సెంటిమెంటుతో ప్రేక్షకుల్ని ఏడిపించేశాడు.



జయాపయాలతో సంబంధం లేకుండా వరుస సినిమాలను లైన్లో పెడుతున్నాడీ స్టార్ హీరో. ప్రస్తుతం అతడి చేతిలో నాలుగు ప్రాజెక్టులు ఉండగా.. మరో రెండు చర్చల దశలో ఉన్నాయి. ప్రస్తుతం అతడు నటించిన 'వా వాతియార్' మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. ఈ మూవీ త్వరలోనే రిలీజ్ కానుంది. ఇక 'సర్దార్'కు సీక్వెల్‌గా 'సర్దార్ 2' రానుంది. దీని షూటింగ్ తుది దశకు చేరుకుంది. దీని తర్వాత తమిళ అనే డైరెక్టర్‌తో ఓ మూవీ చేయనున్నాడు. ఆ తర్వాత లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో 'ఖైదీ 2' పట్టాలెక్కనుంది. వీటితో పాటు సుందర్ సి దర్శకత్వంలో మరో ప్రాజెక్టుకి కార్తి పచ్చజెండా ఊపేశాడట.

కోలీవుడ్‌లో దర్శక నిర్మాతగానే కాకుండా నటుడుగానూ రాణిస్తున్నాడు సుందర్ సి. 'అరణ్మనై' ఫ్రాంచైజీలో దెయ్యాలు, ఆత్మల కథలతో సినిమాలు చేస్తూ వరుస హిట్లు అందుకుంటున్నాడు. ఎప్పుడో 12 ఏళ్ల క్రితం విశాల్‌తో తీసిన 'మదగజరాజా' మూవీ మొన్న సంక్రాంతికి విడుదలైన హిట్టు బొమ్మగా నిలిచింది. ఇక సీనియర్ కమెడియన్ వడివేలుతో తెరకెక్కించిన 'గ్యాంగర్స్' మూవీ విడుదలకు సిద్ధమవుతోంది. దీంతో పాటు నయనతారతో 'మూకుతి అమ్మన్ 2' తీస్తున్నాడు. ఈ చిత్రం గతంలో వచ్చిన 'మూకుతి అమ్మన్' చిత్రానికి సీక్వెల్. ఈ సినిమా తెలుగులో అమ్మోరు తల్లి పేరుతో రిలీజైంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగానే కార్తికి కథ వినిపించాడ సుందర్. స్టోరీ లైన్ నచ్చడంతో కార్తీ వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశాడట. ఇక తెలుగులో నాని నటించిన 'హిట్ 3'లో కార్తీ గెస్ట్ రోల్‌లో కనిపించనున్నట్లు వార్తలొస్తున్నాయి. దీన్నిబట్టి 'హిట్ 4'లో ఆయనే హీరో అయిండొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ వార్త నిజమో? కాదో తెలియాలంటే 'హిట్ 3' రిలీజ్ వరకు వేచిచూడాలి. ఒకవేళ 'హిట్' ఫ్రాంఛైజీలో కనుక కార్తికి మూవీ కన్ఫామ్ అయితే ఆయన చేతిలో ఉన్న ప్రాజెక్టుల సంఖ్య అరడజనుకు చేరుతుంది.

# అఖండ 2 ఓటీటీ రైట్స్‌కి భారీ డిమాండ్

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న నాలుగో చిత్రం 'అఖండ 2'పై భారీ అంచనాలున్నాయి. బాలయ్య కెరీర్లోనే తొలి పాన్ ఇండియా మూవీ కావడంతో ఇటు ఫ్యాన్స్, ఇటు సినీ ఇండస్ట్రీ ఆసక్తిగా గమనిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీ ఓటీటీ రైట్స్ గట్టి పోటీ నెలకొని ఉంది. ఈ హక్కులను ఎలాగైనా దక్కించుకోవాలని నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ పోటీ పడుతున్నాయట. నిర్మాతలు ఎంత ధర చెప్పినా సరే వెనకడుగు వేయకూడదని పట్టుదలగా ఉన్నాయని తెలుస్తోంది. హ్యాట్రిక్ కాంబో నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కలయికలో 'అఖండ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. సింహా, లెజెండ్, అఖండ చిత్రాలతో ఈ జోడీ వరుస హిట్లు అందుకోవడంతో 'అఖండ 2'పై భారీ అంచనాలున్నాయి. మరోవైపు 'అఖండ' నుంచి ఓటమి ఎరుగని బాలయ్య ఇటీవలే 'ఢాకు మహరాజ్'తో మరో హిట్టు ఖాతాలో వేసుకున్నారు. ఓ హీరో, డైరెక్టర్ కలిసి హ్యాట్రిక్ హిట్లు కొట్టిన రికార్డు అసలు ఈ మధ్యకాలంలో లేదు. వీరి కలయికలో నాలుగో చిత్రంగా వస్తోన్న 'అఖండ 2' కోసం ప్రేక్షకులే కాదు ఓటీటీ సంస్థలు కూడా ఎదురుచూస్తున్నాయి. బాలయ్య కెరీర్లోనే తొలి పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ఓటీటీ రైట్స్ దక్కించుకునేందుకు అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్ పోటీపడుతున్నాయి. ఎన్ని రూ.కోట్లు ఇచ్చి అయినా సరే ఓటీటీ రైట్స్ తామే తీసుకోవాలని పట్టుదలగా ఉన్నాయి.




'అఖండ 2' ఓటీటీ రైట్స్‌కి ఇంత డిమాండ్ ఉండటం వెనక పెద్ద కథే ఉంది. ఇటీవల సంక్రాంతికి వచ్చిన బాలకృష్ణ సినిమా 'ఢాకు మహరాజ్' హిట్ టాక్ తెచ్చుకున్నా థియేటర్లలో ఆశించినంత మేర ఆడలేదనే చెప్పాలి. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ మొదలుపెట్టగానే రికార్డు స్థాయిలో వ్యూస్ సంపాధించింది. మొదటి వారంలో 2.5 మిలియన్ వ్యూస్ రాగా. . రెండో వారంలో అంతకుమించి 2.8 మిలియన్ వ్యూస్ వచ్చాయి. నిజానికి బాలకృష్ణ సినిమాలకి ఓటీటీలో మిగతా హీరోల సినిమాల కంటే తక్కువ వ్యూస్ వస్తుంటాయి.

బాలయ్య నటన, డైలాగ్ డెలివరీ కోసం ఆడియన్స్ ఎక్కువగా థియేటర్లోనే చూసేందుకు ప్రాధాన్యత ఇస్తారు. అందువల్ల ఓటీటీలోకి వచ్చాక పెద్దగా ఎవరూ పట్టించుకోరు.

అయితే 'ఢాకు మహరాజ్' విషయంలో ఈ స్ట్రాటజీ మారింది. ఈ మూవీ ఓటీటీలో దుమ్ములేపడంతో బాలయ్య క్రేజ్ మారిపోయింది.

# డ్రగ్స్ కేసులో దసరా విలన్ అరెస్ట్

డ్రగ్స్ కేసులో మలయాళ నటుడు షైన్ టామ్ చాకోని కేరళలోని కొచ్చి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనపై మాదకద్రవ్యాల వినియోగం, కుట్ర నేరాల కింద ఎన్‌డీపీఎస్ యాక్ట్ లోని 27, 29 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రెండ్రోజుల క్రితం కొచ్చిలోని ఓ హోటల్లో డ్రగ్స్ వినియోగిస్తున్నారన్న సమాచారం రావడంతో నార్కోటిక్ పోలీసుల బృందం తనిఖీలు చేసింది. అయితే పోలీసులు అక్కడికి రావడానికి ముందే చాకో అక్కడి నుంచి పారిపోయినట్లు వార్తలొచ్చాయి. మూడో అంతస్తులో ఉన్న ఆయన కిటికీలో నుంచి రెండో అంతస్తులోకి దూకి అక్కడినుంచి మెట్ల మార్గం గూండా పారిపోయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో విచారణకు హాజరు కావాలంటూ కొచ్చి పోలీసులు ఆయనకు నోటీసులు జారీచేశారు. దీంతో శనివారం ఉదయం 10 గంటలకు తన న్యాయవాదులతో కలిసి షైన్ టామ్ చాకో పోలీసుల ఎదుట హాజరయ్యారు. నాలుగు గంటల పాటు ఆయన్ని విచారించిన పోలీసులు అతడి వెంట్రుకలు, గోళ్ల శాంపిల్స్ తీసుకుని డ్రగ్స్ తీసుకున్నాడా? లేదా? అని తెలుసుకునేందుకు ల్యాబ్‌కి పంపించారు. అలాగే అతడి కాల్‌డేటా, ట్రాకింగ్ హిస్టరీని సేకరించి పరిశీలిస్తున్నారు. మరోవైపు తనకు డ్రగ్ డీలర్ నజీర్‌తో సంబంధాలు ఉన్నాయని చాకో విచారణలో అంగీకరించినట్లు వార్తలొస్తున్నాయి. తనకు అతడే డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని కూడా చెప్పాడట. నజీర్‌ను వెతుక్కుంటూ పోలీసు లు హోటల్‌కి వచ్చినప్పుడు తాను దొరికిపోతా నన్న భయంతోనే అక్కడి నుంచిపారిపోయినట్లు చెప్పాడట.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,